


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 48 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం | 26 అక్టోబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## ఆశ్చర్యపరిచిన మోదీ చాణక్యం



రష్యా : రష్యాలోని కజాన్ వేదికగా ముగిసిన బ్రిక్స్ సమ్మిట్.. ప్రపంచ దేశాల్లో భారత కీలక పాత్ర పోషిస్తోందనే విషయాన్ని చాటి చెప్పింది. ఒకవంక కెనడా ఒక్కటి మినహాయించితే జీ7లో సభ్యత్వం ఉన్న శక్తిమంతమైన పాశ్చాత్య దేశాలతో బలమైన సంబంధాలను కొనసాగిస్తూనే- మరోవంక బ్రిక్స్ సభ్య దేశాలు చైనా, రష్యా సహా ఇతర అభివృద్ధి చెందుతోన్న దేశాలతో సన్నిహితంగా మెలగడం భారత్ చతురతకు అద్దం పట్టింది. పాశ్చాత్య దేశాల నుంచి ఎలాంటి విమర్శలకు మిగతా 2లో..

## ఆదిత్య థాకరేపై పోటీకి మిలింద్ దేవరా..!



ముంబై : మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం క్రమంగా వేగం పుంజుకుంటోంది. కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్‌ను నుంచి ఏక్‌నాథ్ షిండే శివసేనలో చేరిన మిలింద్ దేవరా శివసేన (యుబిటి) నాయకుడు ఆదిత్య థాకరేపై పోటీ చేయవచ్చని వార్తలు వస్తున్నాయి. ముంబైలోని వర్లీ స్థానం నుంచి బరిలో దిగే అవకాశం ఉన్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఆదిత్య థాకరే వర్లీ నుంచి 2019లో గెలిచారు. వర్లీ నుంచి మళ్లీ బరిలోకి దిగిన ఆదిత్య థాకరేపై అభ్యర్థిని ఖరారు చేసేందుకు శివసేన ప్రస్తుతం చర్చలు జరుపుతోందని వార్తలు మిగతా 2లో..

# ఏపీలో ఇసుకపై గుడ్ న్యూస్



## ఉత్తర్వులు జారీ..!

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :
ఏపీలో తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక అందించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తాజాగా ఉచిత ఇసుక విధానం అమల్లోకి వచ్చింది. ఆ తర్వాత కూడా ఉచిత ఇసుకపై విపక్షాల నుంచి వస్తున్న విమర్శలతో తాజాగా కేబినెట్ మరిన్ని నిర్ణయాలు తీసుకుంది. వీటిపై ఇవాళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇసుక వినియోగదారులకు మరింత ఊరట లభించనుంది. ఉచిత ఇసుక పాలసీలో భాగంగా ప్రభుత్వం విధించే సినరేజీ ఫీజు మాఫీ చేయాలని తాజాగా ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణంగా సీనరేజ్ ఫీజును మాఫీ చేస్తూ ప్రభుత్వం ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. గనులశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఇవాళ ఉత్తర్వులు జారీ చేశారు. ఉచిత ఇసుక పాలసీపై ఈ నెల 21న జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా ఈ ఉత్తర్వులు జారీ చేశారు. దీని ప్రకారం ఎలాంటి రుసుం చెల్లించకుండా ఇసుకను నిర్మాణ అవసరాలకు తీసుకువెళ్లే అవకాశం కల్పించారు. నిర్మాణ రంగంతో ఉపాధి ఆదాయం పెరుగుతున్నందున ఉచిత ఇసుక విధానం పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే సినరేజీ ఫీజు, మెరిట్ అన్ శాండ్ , డీఎంఎఫ్ మాఫీకి చర్యలు చేపట్టినట్టు ఉత్తర్వుల్లో ఏపీ మిగతా 2లో..

## 'సరస్వతి పవర్' భూములపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :
ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అటవీ భూములు, వాటి విస్తీర్ణం ఎంత ఉందో నివేదిక ఇవ్వాలని అటవీశాఖ అధికారులు, పల్నాడు జిల్లా యంత్రాంగాన్ని అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. సరస్వతి పవర్ సంస్థకు 1515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే వార్తలు వెలుగు చూసిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ అధికార యంత్రాంగంతో చర్చించారు. ఆ సంస్థకు చెందిన భూముల్లో ప్రభుత్వ భూములు, జల వనరులు ఏ మేరకు ఉన్నాయో మిగతా 2లో..

## రూటు మార్చిన జగన్

### పవన్ "సక్సెస్" పై ట్రిగ్గర్..!!



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :
ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. మాజీ సీఎం జగన్ రాజకీయంగా తన రూటు మార్చారు. ఎన్నికల్లో ఓటమి తరువాత గతం కంటే భిన్నంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ, వ్యవహార శైలిలో దిద్దుబాటు ప్రారంభించారు. అదే సమయంలో పవన్ కల్యాణ్ సక్సెస్ కారణాల పైన జగన్ గురి పెట్టారు. వరుస నిర్ణయాలు ప్రకటిస్తున్నారు. జగన్ లో వచ్చిన మార్పు.. తాజా ప్రకటనల పైన రాజకీయంగా చర్చ మొదలైంది. ఈ నిర్ణయాలు జగన్ కు కలిసి వస్తాయా .. ఏం జరుగుతోంది. జగన్ లో మార్పు ఎన్నికల్లో పరాజయం తరువాత అధికారంలో ఉన్న సమయంలో చేసిన పొరపాట్లు ఎంత భారీ నష్టం చేసాయో జగన్ గుర్తించారు. పార్టీ నేతలతో వరుస సమీక్షలో అనేక అంశాలు బయటకు వచ్చాయి. అదే సమయంలో పవన్ సక్సెస్ కారణాల పైన చర్చకు వచ్చింది. దీంతో, జగన్ దిద్దుబాటు చర్యల్లో మిగతా 2లో..

### తాను దిగుతూ...

## అన్నను దిగలాగుతూ...!




అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :
వైఎస్ షర్మిల రాజకీయం ఆమెకు ఎంతవరకూ కలసి వస్తుందని తెలియదు కానీ ఇది కచ్చితంగా వైఎస్ జగన్ కి అపారమైన నష్టాన్ని కలగచేస్తుందని అంటున్నారు. వైఎస్సార్ రాజకీయ వారసత్వంతో పాటు ఆయన ఆస్తుల విషయంలో గొడవ పడుతున్న అన్నా చెల్లెళ్ళు ఇద్దరూ వైఎస్సార్ ఆంతకు శాంతి లేకుండా చేస్తున్నారు అనే అసలైన వైఎస్సార్ అభిమానులు అంటున్నారు. ఈ విషయంలో ఎవరిది ఎంత తప్పు అన్నది పక్కన పెడితే ప్రతీ ఇంటిలో రామాయణం ఉంటుంది. అది మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి చెప్పినట్లుగానే ఉంటుంది. అయితే ఆ రామాయణాన్ని రావణ కాష్టంగా కాకుండా ఎంత మేరకు తగ్గించుకున్నారు అన్నది కూడా చూడాల్సి ఉంటుంది. ఈ విషయంలో చంద్రబాబుని చాలా వరకూ మెచ్చుకోవాలి. నందమూరి కుటుంబానికి ఆయన అల్లుడు మాత్రమే. అయినా అన్న గారి వారసత్వాన్ని చాకచక్యంగా దక్కించుకున్నారు. ఆ తరువాత కొందరు దారికి వచ్చారు. కొందరు రాలేదు. అయినా సరే ఎండ్ ఆఫ్ ది డే చూస్తే ఈ రోజుకి బాబే అన్న గారి వారసుడిగా మిగిలారు. అక్కడ కూడా వారసత్వం మిగతా 2లో..

## 'హైడ్రా'పై మరో రగడ



### కోర్టు ఏం చెప్పిందంటే!

హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్
తెలంగాణలో సంచలనంగా మారిన హైడ్రా వ్యవహారం మరోసారి రగడకు దారి తీసింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం.. హైడ్రాకు విస్తృత అధికారాలు కల్పిస్తూ.. ఆర్డినెన్స్‌ను రూపొందించిన విషయం తెలిసిందే. దీనికి గవర్నర్ విష్ణుదేవ్ శర్మ ఆమోద ముద్ర కూడా వేశారు. ప్రస్తుతం హైడ్రా దూకుడుకు ప్రభుత్వం మరిన్ని పగ్గాలు అప్పగించినట్టు అయింది. అయితే.. దీనిని సవాల్ చేస్తూ.. బీఆర్ ఎస్ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు. దీనిని విచారణకు తీసుకున్న ధర్మాసనం.. పిటిషనర్ వాదనలు పరిగణనలోకి తీసుకుంది. పిటిషన్ వాదనలు ఇవీ.. హైడ్రా అనేది రాజకీయ దురుద్దేశంతో తీసుకువచ్చిన వ్యవస్థగా మంచి రెడ్డి తరఫున న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనివల్ల అనేక మంది రోడ్డు పాలవుతున్నారని తెలిపారు. అదేసమయంలో సీఎం రేవంత్ సోదరుడి ఇంటిని మాత్రం హైడ్రా అధికారులు ముట్టుకోలేదని దీనిని బట్టి రాజకీయ ప్రత్యర్థుల ఇళ్లను, భవనాలను, ఆస్తులను కూల్చేందుకు దీనిని వినియో గిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యానికి తోడు.. హైడ్రాకు మరిన్ని విస్తృత అధికారాలు కల్పించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికే హైడ్రా దూకుడుగా ఉందని.. సామాన్యులను వేధిస్తోందని.. ఈ నేపథ్యంలో విస్తృత అధికారాలు సరికాదన్నారు. గవర్నర్ ఆమోదం పొందిన ఆర్డినెన్స్‌ను హైకోర్టు రద్దు చేయాలని.. ఈ మేరకు హైకోర్టుకు మిగతా 2లో..



## గ్యాస్ సిలిండర్లు ఉచిత పథకానికి శ్రీకారం

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్
రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీకి అనుగు ణంగా సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చే పథకం అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా జాయిం ట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి తెలిపారు. శుక్రవారం అమరావతి నుండి పౌరసరఫరాల శాఖ కమిషనర్ జి వీర పాండ్యన్ మరియు డి సి ఎస్ మనజీర్ జిలానిలు జేసేలతో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించి ఖరీఫ్ లో ధాన్యం సేకరణ, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, చౌక ధరల దుకా ణాలు నిర్వహణ, ధరల నియంత్రణ అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ ప్రస్తుతం అమల్లో ఉన్న గ్యాస్ కనెక్షన్ నెంబరు ఆధార్ నెంబరు,రైస్ కార్డు నెంబరు డేటా బేస్ లో ఉన్నవారు ఈ పథకానికి అర్హులవుతారన్నారు. అటువంటి డేటాను డిపార్ట్మెంట్ డేటాతో సరిపోల్చుకున్నాక అర్హులుగా నిర్ధారిం చబడతారన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఈనెల 29 నుండి మార్చి 30వ తారీ కు లోపుఒకటి సిలిండర్ బుక్ చేసుకోవాలన్నారు..ఆ విధం గా బుక్ చేసుకున్న సిలిండర్ కు లబ్ధిదారుడు ధరను ఆన్లైన్ లో గాని ఆఫ్లైన్లో గాని చెల్లించా లన్నారు.ఆ సిలిండర్ లబ్ధిదారునికి ఇవ్వబడ్డ తర్వాత అతని అకౌంట్లో

# ఎడిటర్ వాయిస్

## న్యాయం కళ్లు తెరిచిందా!

కావున లోకపుటన్యాయాలు, కాల్చే ఆకలి కూల్చే వేదన దారిద్ర్యాలూ దౌర్జన్యాలూ, పరిష్కరించే, బహిష్కరించే మార్పేనా ఇది! న్యాయాన్ని బొమ్మను చేసి కలిగించే న్యాయం కళ్లు తెరిచిందని, చేతిలో రాజ్యాంగాన్ని సమ కూర్చుకుందని సంబర పడేందుకు సందర్భమేనా ఇది! న్యాయవాదులూ న్యాయస్థానాలూ ఉన్నాయంటేనే, వాటి అవసరం పెరుగు తున్నదంటేనే అన్యాయాలు విస్తరిస్తున్నా యని అర్థం. చాలా విషయాలలో నేడు వాటి వాటి స్వరూపాలను మార్చుకుంటున్నాయి. ఈ మార్పులు చూసి మన మంచికి జరుగు తున్నాయని అనుకోవటంలో తప్పులేదు. అయితే గమనించాల్సింది స్వభావంలో ఏమైనా మార్పులొచ్చాయా అని చూసుకోవాలి. స్వధర్మం పేరుతో అధర్మాన్ని, స్వచ్ఛత నినాదంతో దుష్టత్వాన్ని, దేశభక్తి పేరు చెప్పి ద్వేషాన్ని రగిలిస్తున్న తరుణంలో, ఏకత పేరుతో ఐక్యమత్యాన్ని విధ్వంసమొనరుస్తున్న సందర్భంలో, న్యాయమందక ఎందరో గొంతులెత్తుతున్న వేళ న్యాయదేవత కళ్లు తెరిచి న్యాయం చేస్తుందని భావించగలమా! ఇటీవల సుప్రీంకోర్టు ఆవరణలోని న్యాయమూర్తుల గ్రంథాల యంలో కొత్త న్యాయదేవతా విగ్రహం ఏర్పాటు చేయటంతో దేశంలో ఈ మార్పు వెనకాలవున్న ఉద్దేశాలపైన పెద్ద చర్చ మొదలయింది. సాధారణంగా న్యాయదేవత ఒక గౌను వేసుకొని, తల విరబోసుకుని, కళ్లకు గంతలతో, ఒక చేతిలో త్రాసు, మరో చేతిలో ఖడ్గంతో ఉంటుంది. న్యాయదేవతగా ప్రపంచ దేశా లలో సైతం ఈ విగ్రహం ప్రసిద్ధి. గ్రీకు పురాణాల ప్రకారం థెమిస్ అనేది న్యాయ దేవతగా చెప్పుకుంటారు. ఆమె న్యాయానికి, చట్టానికి అధికారానికీ ప్రతీక. థెమిస్‌ను గ్రీకు ప్రజలు బాగా గౌరవిస్తారు. థెమిస్ అంటే గ్రీకు భాషలో సంప్రదాయం, చట్టం అని అర్థం. ఈజిప్టు లోనూ 'మాట్' దేవతను సత్యదేవతగా పూజిస్తారు. రోమ్‌లో జెస్టిసియా దేవత న్యాయానికి గుర్తుగా ఉంది. ప్రపంచ దేశాలలో ఈ విగ్రహాన్ని న్యాయ స్థానాలలో వాడుతున్నారు. బ్రిటన్, ఫ్రాన్స్ మొదలైన దేశాలలో కూడా ఈ ప్రతిమనే న్యాయానికి ప్రతీకగా పెడతారు. బ్రిటీషర్స్ నుండి మనమూ కొనసాగిస్తున్నాము. చట్టానికి అందరూ సమానమని, వారి వారి రంగు, మతము, పేద, ధనిక, ప్రాంత భేదాలు లేకుండా తప్పొప్పుల ఆధారంగానే న్యాయం జరుగుతుందని, శిక్షలు విధించడం చేస్తామని చెప్పే ప్రకటనకు, కళ్లకు గంతలు ఉంటాయని వివరిస్తారు. అలాగే ఖడ్గం ధరించడం అనేది శిక్ష విధింపునకు ఉండే అధికారాన్ని సూచిస్తుంది. ఇంకా వివరణలేవో చెపుతుంటారు. ఇంతకాలం కోర్టుల్లోనూ న్యాయం జరగనపుడు న్యాయదేవత కళ్లు తెరచి చూడదని, అందుకనీ నిజాలు తెలువవనీ విమర్శ వచ్చేది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆదేశాల మేరకు న్యాయ దేవత రూపురేఖలను మార్చి తయారు చేశారు. ఆ విగ్రహం కళ్లకు గంతలు తీసివేశారు. చేతిలో కత్తి బదులు రాజ్యాంగాన్ని పెట్టారు. త్రాసు అలాగే ఉంది. కానీ మొత్తం దేవతా రూపం భారతీకరించారు. "న్యాయదేవత కళ్లకు గంతలు అవసరం లేదు. చట్టం ఎప్పుడూ గుడ్డిది కాదు. అది అందరినీ సమంగా చూస్తుంది. కత్తి హింసకు ప్రతీకగా కనిపిస్తుంది. కానీ న్యాయస్థానాలు రాజ్యాంగ చట్టాల మేరకు న్యాయాన్ని అందజేస్తాయి" అని జస్టిస్ చంద్రచూడ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. వాస్తవికతలో అలా జరిగితే సంతోషమే. ఈ న్యాయ వ్యవస్థలోనే మొన్న మరణించిన ప్రొఫెసర్ సాయిబాబా తొమ్మిదేళ్లు విచారణ పేరుతో ఏ నేరం రుజువు కాకుండానే జైల్లో మగ్గారు. హక్కుల కార్యకర్త స్టాన్‌స్వామి జైల్లోనే ప్రాణాలు విడిచారు. సాయిబాబాకు తన తల్లి మరణిస్తే, చూసేందుకు కూడా అనుమతి దొరకలేదు. కానీ అనేక దుర్మార్గాలు, హత్యలు, లైంగిక దాడుల ఆరోపణలతో జైలుకెళ్లిన డేరా బాబాకు పదులసార్లు పెరోల్ దొరికిన సందర్భంలో, న్యాయదేవత విగ్రహం మారగానే న్యాయం జరుగుతుందని నమ్మటానికి అవకాశముందా? అంబేద్కర్ ఆధ్వర్యంలో నిర్మితమైన రాజ్యాంగంపైన ఏ మాత్రమూ గౌరవం, విశ్వాసం లేని పాలకులు, అనేక రాజ్యాంగ సవరణలకు పూనుకుని, రాజ్యాంగ మౌలిక స్వభావాన్నే మార్చివేస్తున్న వేళ, న్యాయదేవత చేతిలో రాజ్యాంగాన్ని పెట్టగానే భ్రమకు గురవుతామా! కళ్లకు గంతలు తీసిన దేవతకు నిజాల్ని చూసి తీర్పులిచ్చే ధైర్యం వస్తుందా! ఈ అసమ సమాజంలో న్యాయం ఎవరి పక్షం వహించాలో న్యాయ వ్యవస్థకు ముందుగానే తెలుసు. న్యాయ చట్టాలను మార్చి, సంస్కృత పేర్లతో వాటిని పిలిచినపుడే ఏదో మార్పుకు మార్గం వేస్తున్నారని సంకేతించారు. ఇప్పుడు భారతీకరించిన మను ధర్మాన్నే న్యాయంగా తెచ్చేం దుకు పూనుకునే ప్రమాదం ఉంది. అప్రమత్తంగా వేచి చూడాలి!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## ఆశ్చర్యపరిచిన మోదీ

అవకాశం ఇవ్వకుండా బ్రిక్స్, జీ7 వంటి అత్యున్నత అంతర్జాతీయ గ్రూప్‌లతో స్నేహ సంబంధాలను కొనసాగించగల సామర్థ్యం దేశ ప్రతిష్ఠను పెంచింది. ఇది- దౌత్యనీతిలో భారత్ అనుసరిస్తోన్న విధానాలకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. వివిధ దేశాల మధ్య ఏర్పడిన విభేదాలను సైతం రూపుమాపగలిగేలా ఆవిర్భవించగలుగుతోంది.. భారత్. బ్రిక్స్ సమ్మిట్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ- రష్యా, చైనా అధ్యక్షులు గి జిన్‌పింగ్, ఇతర సభ్య దేశాల అధినేతలు, ప్రధానమంత్రులతో నాయకులతో సమావేశం అయ్యారు. ప్రపంచ శాంతి, సుస్థిరతను ప్రోత్సహించడంలో భారత్ ఎంత అంకితభావంతో పని చేస్తోందనే విషయాన్ని వివరించారు. ఆసియా దేశాల్లో భారత నాయకత్వ సామర్థ్యాన్ని, చైనాతో స్థిరమైన సంబంధాలను కొనసాగించగల నైపుణ్యాన్ని సుప్రసిద్ధ ప్రపంచ రాజకీయవేత్త ఇయాన్ బ్రెమ్మర్ సైతం ప్రశంసించడం గమనార్హం. చైనా అధ్యక్షుడు గి జిన్‌పింగ్‌తో మోదీ సమావేశం కావడం బ్రిక్స్ సమ్మిట్‌లో చోటు చేసుకున్న కీలక పరిణామాల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. దీనికి కారణం లేకపోలేదు. నాలుగు సంవత్సరాల పాటు భారత్- చైనా మధ్య కోల్డ్ వార్ సాగిన ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో జిన్‌పింగ్‌తో మోదీ ముఖాముఖి భేటీ కావడం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించింద. బ్రిక్స్ వంటి అత్యున్నత వేదికపై- ప్రత్యేకించి చైనా వంటి ప్రధాన శక్తులతో తన సంబంధాలను పునరుద్ధరింపజేసుకోవడం దౌత్య నీతికి నిదర్శనం. ఈ రెండు దేశాల ఆర్మీ కమాండర్ల మధ్య 30 రౌండ్లకు పైగా చర్చలు జరిపడం, నాలుగు సంవత్సరాల పాటు కొనసాగిన ప్రతిష్టంభనను పరిష్కరించుకునేలా పురోగతి సాధించడం హైలైట్. అదే సమయంలో ప్రపంచ శాంతి కోసం మధ్యవర్తిత్వ పాత్ర పోషించడానికీ సిద్ధంగా ఉన్నామనే సంకేతాలను పంపించారు మోదీ. ప్రస్తుతం కొనసాగుతున్న యుద్ధానికి పరిష్కారం కనుగొనడంలో రష్యా, ఉక్రెయిన్, వాటికి మద్దతు పలుకుతున్న దేశాలన్నీ కూడా భారత్ వైపు చూపులు సారించాయి. సమతౌల్యంతో కూడిన దౌత్యనీతిని అనుసరిస్తోండటమే దీనికి కారణమని చెప్పడంలో సందేహాలు అక్కర్లేదు. బద్ధ శత్రువులుగా ఉంటోన్న రష్యా- ఉక్రెయిన్ రెండింటితోనూ సమాన స్థాయిలో గౌరవాన్ని పొందగలిగిన ప్రపంచ నాయకుడు బహుశా మోదీ ఒక్కరే. బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ ఇరాన్‌కు చెందిన మసౌద్ పెజెష్కియాన్‌ను కూడా కలుసుకున్నారు. ప్రపంచ శాంతిని పెంపొందించడంలో దేశ అంకితభావం గురించి వివరించారు. పాకిస్తాన్‌కు చైనా మద్దతు ఇస్తోన్న నేపథ్యంలో మోదీ తీవ్రవాదం గురించి మాట్లాడటం, ద్వంద్వ ప్రమాణాలకు స్వస్తి పలకాలంటూ హితబోధ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత్‌కు పెను ముప్పుగా ఉంటో వస్తోన్న తీవ్రవాద సంస్థలు, ఇతర మిలిటెంట్ గ్రూపులకు అండదండలు అందిస్తోన్న పాకిస్తాన్‌కు మద్దతుగా ఉన్న దేశాలను ఆయన విమర్శించారు. బ్రిక్స్ సభ్య దేశాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలిచింది భారత్. దీనికి కారణమైన డిజిటల్ టెక్నాలజీ, సుస్థిరాభివృద్ధి, అంతర్జాతీయ దౌత్యంలో చొరవ చూపించడం భారత్‌ను ప్రత్యేకంగా నిలిపింది. ఇది- రష్యాతో తన సంబంధాన్ని బలోపేతం చేయడానికి, చైనాతో చర్చలలో పాల్గొనడానికి, ప్రపంచ పాలనా సంస్కరణల్లో కీలక పాత్ర పోషించడానికి భారత్‌కు ఓ చక్కని అవకాశాన్ని కల్పించినట్టయింది. రష్యా, ఇతర పాశ్చాత్య దేశాలతో సత్సంబంధాలను కొనసాగించడం ద్వారా అలీన దేశంగా భారత్ తన ప్రత్యేకతను మరోసారి నిలుపుకొన్నట్టయింది. ప్రపంచ శాంతిని నెలకొల్పడంలో మధ్యవర్తిగా వ్యవహరించడానికి వీలు కల్పించింది. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం కొనసాగిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇతర దేశాలు తమ దౌత్య విధానాలపై పునఃసమీక్షించుకుంటోన్న పరిస్థితుల్లో మోదీ రష్యాలో అడుగుపెట్టారు. దౌత్యం, సభ్య దేశాల మధ్య ఓపెన్ డిబేట్- అన్నింటికంటే ముఖ్యంగా ఘర్షణలకు తావులేకుండా శాంతియుత పరిష్కారాలను ప్రోత్సహించడంలో హేతువాద గళాన్ని భారత్ గట్టిగా వినిపించగలిగింది. వనరులు అధికంగా ఉన్న రష్యన్ ఆర్కిటిక్, నార్తర్న్ సీ రూట్‌లో భారతదేశం పాల్గొనడం కీలక చర్చనీయాంశాలుగా మారాయి. ఇండో-రష్యన్ కార్గో రవాణా, ఆర్కిటిక్ షిప్‌ల నిర్మాణంలో ఉమ్మడి ప్రాజెక్టులు, ధ్రువ ప్రాంత సముద్ర జలాల్లో నావిగేషన్, భారత నావికులకు మాత్రమే సాధ్యమయ్యే శిక్షణ వంటి కార్యక్రమాలు ఎన్ఎస్ఆర్‌లో చర్చకు వచ్చాయి. సభ్య దేశాల మధ్య భద్రత, తీవ్రవాద వ్యతిరేక నినాదం, ఈ రీజియన్‌లో సుస్థిరత్వపై దృష్టి సారించాయి. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన నిఘా భాగస్వామ్యం, ప్రాంతీయ సహకారం అత్యవసరమని, ఆసియా రీజియన్‌లో సరిహద్దుల ఉల్లంఘనలను సమష్టిగా ఎదుర్కోవాల్సి ఉంటుందని మోదీ బ్రిక్స్ సదస్సులో పిలుపునిచ్చారు. తూర్పు- పశ్చిమాసియా దేశాల మధ్య ఒక ప్రధాన అనుసంధానకర్తగా భారత్ ఆవిర్భవించిందనే సందేశాన్ని ఇచ్చారు.

## ఆదిత్య థాకరేపై పోటీకి

వస్తున్నాయి. జనవరిలో శివసేనలో చేరిన దేవరా రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. ఆయనకు 2024 లోక్‌సభ ఎన్నికల్లో వర్లీ బాధ్యతలు అప్పగించారు. షిండే నేతృత్వంలోని పార్టీ దేవరా వర్లీలో పట్టు సాధించగలదని భావిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో మధ్యతరగతి మరాఠీలు, మత్స్యకారులు ఎక్కువగా ఉంటారు. ఇటు రాజ్ థాకరే నేతృత్వంలోని మహారాష్ట్ర నవనిర్మాణ సేన వర్లీ నుంచి సందీప్ దేశ్‌పాండేని పోటీకి దింపింది. ఆదిత్య ఠాక్రేపై పోటీ చేసే అభ్యర్థుల రేసులో దేవరాతో పాటు మరాఠీ నటుడు సుశాంత్ షెలార్, బీజేపీ అధికార ప్రతినిధి షైన ఎన్‌సీ ఉన్నారు. ' బీజేపీ, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, శివసేన కలిసి మహాయుతి కూటమిగా ఉన్నాయి. మహా వికాస్ అఘాడిలో కాంగ్రెస్, శివసేన, శరద్ పవార్ నేతృత్వంలోని %చీజూ% ఉంది. మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 22 నోటిఫికేషన్ వచ్చింది. అక్టోబర్ 29 నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. అక్టోబర్ 30న నామినేషన్ల స్క్రూటీ చేయనున్నారు. నామినేషన్ విత్ డ్రాకు నవంబర్ 4 తేదీ వరకు గడువు ఉంది. నవంబర్ 20న పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. అలాగే 81 స్థానాలు ఉన్న జార?ండ్ అసెంబ్లీకి రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 13న తొలి దశ ఎన్నికల పోలింగ్ జరగ్గా.. నవంబర్ 20న రెండో దశ పోలింగ్ జరగనుంది. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నవంబర్ 23న వెలువడనున్నాయి.

## 'సరస్వతి పవర్' భూములపై

తెలియజేయడంతోపాటు, అటవీ భూములు ఏ మేరకు ఉన్నాయో సమగ్రంగా పరిశీలించాలని అధికారులకు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. "ముఖ్యమంత్రిగా పవన్- చంద్రబాబు మనసులో మాట" వాగులు, వంకలు, కొండలు ఉన్నందన ఆ సంస్థకు పర్యావరణ అనుమతులు ఏ విధంగా పొందారో తెలియజేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పీసీబీని ఆదేశించారు. ఈ అంశంపై అటవీ, రెవెన్యూ, పీసీబీ ఉన్నతాధికారులతో త్వరలో ఉప ముఖ్యమంత్రి సమీక్షించనున్నట్లు సమాచారం. కాగా, సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూములు, ఆస్తుల విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మధ్య వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. 'సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్'కి చెందిన ఆస్తులన్నీ తనకే చెందుతాయంటూ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి కోర్టుకెళ్లిన విషయం తెలిసిందే. అప్పట్లో సరస్వతి పవర్ పేరుతో రైతుల నుంచి జగన్ ఎకరా రూ. 3 లక్షల చొప్పున భూములు కొనుగోలు చేశారు. మొత్తం 1,515.93 ఎకరాల వరకు ఉన్న మొత్తం భూమిలో వాగులు, వంకలు, కొండ పోరంబోకు వంటి ప్రభుత్వ భూములు కూడా కొద్ది మొత్తంలో ఉన్నాయి.

## గుడ్‌న్యూస్

ప్రభుత్వం పేర్కొంది. దీనివల్ల స్థానికంగా ఇసుక లభ్యత రవాణా పెరుగుతుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇసుక బ్లాక్ మార్కెటింగ్‌ను నివారించేలా విజిలెన్స్‌నూ పటిష్టం చేయాలని నిర్ణయం తీసుకుంది.

**చంద్రబాబు మాట అంటే లెక్కలేదా :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను ఆయన సొంత పార్టీ నాయకులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా చంద్రబాబు నాయుడు సొంత ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ఆయన ఆదేశాలను కూటమి ప్రభుత్వంలోని నాయకులు పట్టించుకోవడం లేదని, వారికి తోడు వైసీపీ నాయకులు చంద్రబాబు ప్రభుతం ఆదేశాలను పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచితంగా ఇసుక ఇస్తామని చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ఎన్నికలకు ముందే ప్రజలకు హామీ ఇచ్చారు. చంద్రబాబు చెప్పినట్లుగానే ప్రస్తుతం ఉచిత ఇసుక సొంత అవసరాల కోసం ఇస్తున్నారు. సొంత అవసరాల కోసం ఎడ్లబండి, ట్రాక్టర్లలో ఇసుక తీసుకువెళ్లాలని, ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి చెల్లించాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవలే చెప్పారు. అయితే చంద్రబాబునాయుడు ఆదేశాలను పక్కనపెట్టిన తిరుపతి జిల్లాలోని నాయకులు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ఏర్పేడు మండలంలో ఇసుక బకాసురులు పుట్టుకొస్తున్నారని, నదిలో అక్రమంగా ఇసుక బయటకు తీసి తిరుపతి నగరానికి తరలిస్తున్నారని వెలుగు చూసింది. కొత్తవీరాపురం సమీపంలోని నదిలో హిటాచి వాహనాలతో నదిలో నుండి ఇసుక బయటకు తీసి అనేక వాహనాల్లో సొంత భూముల్లోకి ఇసుక తరలింస్తున్నారు. సొంత భూములలో ఇసుక నిల్వ చేస్తున్నారని, ఆ తర్వాత అక్కడి నుండి తిరుపతి నగరానికి తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రొక్లెయిన్ తో నదిలో నుంచి ఇసుక బయటకు తీసి ట్రాక్టర్లలో నింపి వారి సొంత భూముల్లోనే ఇసుక నిల్వ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ శాఖ అధికారులు కాని, స్థానిక నాయకులు కాని ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుక వ్యాపారం చేసిన నాయకులు కొందరు ఇప్పుడు కూడా అదే ఇసుక వ్యాపారం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. స్థానిక ఇసుక వ్యాపారులు, వైసీపీ నాయకులు కలిసి వారి సొంత వాహనాలతోనే అక్రమంగా ఇసుక బయటకు తీసి ఇతర ప్రాంతాలకు ఇసుక తరలిస్తున్నారని వెలుగు చూసింది. ఇంత జరుగుతున్నా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని, టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాలను స్థానిక నాయకులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

## రూటు మార్చిన జగన్

భాగంగా తరచూ మీడియా సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ నేతలకు సమయం కేటాయిస్తున్నారు. పార్టీ ప్రక్షాళన ప్రారంభించారు. ఇబ్బందుల్లో ఉన్న ప్రజల మధ్యకు వెళ్తూ సీఎం కాకముందు జగన్ ఎలా ఉండేవారో..అదే రీతిన ఇప్పుడు కనిపించే ప్రయత్నం చేస్తూ తాను మారాననే సంకేతాలు ఇస్తున్నారు. పవన్‌కు పోటీగా జగన్ తాజా పర్యటనల సమయంలోనే వరుసగా ఆర్దిక పరంగా పార్టీ తరపున సాయం ప్రకటిస్తున్నారు. గతంలో ఈ తరహాలో ఎప్పుడూ జగన్ ప్రకటనలు చేయలేదు. జగన్ అధికారంలో ఉన్న సమయంలో జనసేనాని పవన్ కౌలు రైతుల కోసం తన సొంత నిధుల నుంచి సాయం చేసారు. ఆ నిర్ణయం ప్రజల్లో పవన్ పైన సానుకూలత పెరగటానికి దోహదం చేసింది. విజయవాడ వరదలతో పాటుగా విజయనగరం జిల్లాలో డయేరియా కారణంగా మరణించిన కుటుంబాలకు పవన్ వ్యక్తిగతంగా ఆర్దిక సాయం ప్రకటించారు. జగన్ సైతం విజయవాడ వరద బాధితుల కోసం పార్టీ నుంచి కోటి రూపాయాల మేర సాయం చేసేందుకు నిర్ణయించారు. వరుస ప్రకటనలు ఇక, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన దాడులు, అత్యాచార బాధిత కుటుంబాలకు రూ 10 లక్షల చొప్పున తమ పార్టీ నుంచి ఆర్దిక సాయం చేస్తామని జగన్ ప్రకటన చేసారు. తాజాగా విజయనగరం జిల్లాలో డయేరియా కారణంగా మరణించిన కుటుంబాలకు పవన్ వ్యక్తిగతంగా రూ లక్ష ప్రకటిస్తే.. జగన్ తన పార్టీ నుంచి రూ రెండు లక్షల చొప్పున సాయం ప్రకటించారు. దీని ద్వారా పవన్ తన సొంత నిధులు సాయంగా ప్రకటించటం ద్వారా పెరుగుతున్న ఇమేజ్ పైన జగన్ గురి పెట్టినట్లు కనిపిస్తోంది.

## అన్నను దిగలాగుతూ !

సమస్య ఉంది కానీ అయితే మరీ ఇంతగా వీధుల పడలేదు అని అంటారు. ఇక వైఎస్సార్ వారసుల విషయంలో అటు జగన్ ఇటు షర్మిల ఇద్దరికీ పట్టుదల ఎక్కువే. పట్టుదల ఒక దశ దాటితే కొత్త ఇబ్బందులకు దారి తీస్తుంది. ఇపుడు అదే జరుగుతోంది. ఎవరూ తగ్గకపోవడం వల్ల చివరికి వైఎస్సార్ వంటి మహనీయుడికి అపచారం జరుగుతోంది అని అంటున్నారు. వైఎస్ షర్మిల నాయకత్వ లక్షణాలు ఏంటో ఆమె తెలంగాణాలో పార్టీ పెట్టి మూసివేయడం ద్వారానే అర్థం అయింది అని అంటారు. తనది కాని చోటు అని ఆమె ముందే గ్రహించలేదా అన్నది కూడా ప్రశ్నగా వస్తుంది. ఇక ఆడ బిడ్డను అన్న ఆమె అక్కడే ఉండి పోరాడి సాధించుకోవాల్సింది. అలా కాకుండా పార్టీ పెట్టి గట్టిగా రెండేళ్ళు నడపకుండానే కాంగ్రెస్ లో విలీనం చేసి ఏపీకి వచ్చారు. ఇక ఆమె తన అజెండా ఏమీ దాచుకోవడం లేదు. అందులోనే ఆమె రాజకీయ అపరిపక్వత ఏంటో తెలుస్తోంది. నిజంగా అన్న నిరాదరణకు గురి అయినట్లుగా ఆమె భావించిన పఖంలో తనదైన పంథాలో కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలో రాణించి అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని ఆ విధంగా అన్నకు తానేంటో తన శక్తి సామర్థ్యాలు ఏంటో చూపించాల్సింది. రేవంత్ దూకుడు ఆపేలాగా కనిపించట్లే కానీ అలా కాకుండా ఈ జనవరిలో పీసీసీ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించడానికి వస్తూ వస్తూనే పోలీసులు ట్రాఫిక్ సమస్యల కోసం కాన్వాయ్ ని ఆపితే భయపడుతున్నారా జగన్ సార్ అంటూ మొదలెట్టి అక్టోబర్ నాటికి తన పీసీసీ చీఫ్ నాయకత్వాన్ని ఏ విధంగా చేసుకుంటూ వెళుతున్నారో అంతా విశ్లేషిస్తున్నారు. పీసీసీ చీఫ్ గా కంటే అన్న మీద కక్ష సాధింపు రాజకీయానికే ఆమె పరిమితం అవుతున్నారు అన్న చర్చ అంతకంతకు పెరుగుతోంది. జగన్ ని ఈ విధంగా వేధించడమే కాంగ్రెస్ అగ్ర నేతల లక్ష్యం అయితే షర్మిలనే పీసీసీ చీఫ్ గా కొనసాగిస్తారు. అయితే దాని వల్ల కాంగ్రెస్ కి వీసమెత్తు లాభం లేకపోగా ఆ పార్టీయే ఇబ్బందులలో పడుతుంది. మరో వైపు చూస్తే షర్మిలకు కాంగ్రెస్ లో పదవులు ఇప్పట్లో దక్కేలా లేవు అన్నది తెలిసిందే. 2029 నాటికి కాంగ్రెస్ పరిస్థితి ఇలాగే ఉంటే కేంద్రంలో అధికారంలోకి వస్తుంది. ఏపీలో కాంగ్రెస్ అప్పటికి ఎంత కోలుకుంటుందో తెలియదు. కాబట్టి షర్మిల రాజకీయాల్లో అధికార పదవులు అన్నవి ఎప్పటికి దక్కుతాయి అసలు అవి వస్తాయా రావా అంటే ఎవరూ చెప్పలేని పరిస్థితి. ఈలోగా కాంగ్రెస్ పుంజుకుంటుంది అంటే ఆమె పీసీసీ చీఫ్ పదవికే ఎసరు పెట్టేందుకు అదే పార్టీలో నేతలు తయారుగా ఉంటారన్నది కూడా వాస్తవం. మరో వైపు చూస్తే షర్మిల ఈ తీరున చేస్తున్న రాజకీయం మూలంగా కచ్చితంగా జగన్ కి భారీ నష్టం కలుగుతుంది. అది మెల్లమెల్లగా జనాల మీద ప్రభావం చూపిస్తుంది. ఇక వైసీపీ మీద అభిమానం పెంచుకున్న కరడు కట్టిన వైఎస్సార్ ఫ్యాన్స్ లో కూడా పునరాలోచన మొదలైతే మాత్రం వైసీపీకి పూర్తిగా ఇబ్బందులు వచ్చినట్లే. ఏపీలో వైసీపీ పోరాడాల్సింది బలంగా అత్యంత పటిష్ఠంగా ఉన్న టీడీపీ కూటమితో.అయితే ఆ వైపు చూడనీయకుండా షర్మిల జగన్ ముందర కాళ్ళకు బంధం వేస్తున్నారు. ఆయనకు ఈ ఇంటి చిక్కులు తీరేదెపుడు అంటే ఎవరూ చెప్పలేరు. మరో వైపు చూస్తే ఇదే తీరున షర్మిల వర్సెస్ జగన్ వార్ సాగితే మాత్రం షర్మిల తాను ఊబిలోకి దిగుతూ జగన్ ని కూడా దిగలాగుతున్నట్లే లెక్క అని కూడా విశ్లేషిస్తున్న వారు ఉన్నారు. ఈ అన్నా చెల్లెలు సమరం సాగినంత కాలం టీడీపీ కూటమి హాయిగా ఉండవచ్చు. సమీపంలోకి కూడా వచ్చి పోటీ ఇచ్చేందుకు ప్రతిపక్షం ఉండదన్న నిబ్బరమూ ప్రదర్శించవచ్చు. మొత్తానికి చూస్తే వైఎస్సార్ వారసులు ఆయన రాజకీయ వారసత్వాన్ని కుటుంబ మర్యాదలను కూడా ఇబ్బందులు తెచ్చేలా వ్యవహరిస్తున్నారు అని సగటు జనం అనుకుంటారు అభిమానులు చేసే ఆవేదనలో నిజం ఉందనే అంటున్నారు.

## 'హైడ్రా'పై మరో రగడ

అన్ని అధికారాలు ఉన్నాయని మంచి రెడ్డి తరపున న్యాయవాది కోర్టుకు విన్నవించారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు.. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. కేసును అప్పటి వరకు వాయిదా వేసింది. అయితే.. గవర్నర్ ఇచ్చిన ఆర్డినెన్స్‌పై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఇక, ప్రతివాదులుగా ఉన్న వారిలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కమిషనర్ తదితరులు ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచన వేరుగా ఉంది. హైదరాబాద్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు మూసీ నదిని ప్రక్షాళన చేయాలన్న సంకల్పంతో ఉంది. ఈ క్రమంలోనే మూసీ నదిని ఆనుకుని నిర్మించిన కట్టడాలు, ఆక్రమణలను తొలగించాలన్న సంకల్పంతో ఉండడం గమనార్హం. దీనిలో భాగంగానే ఈ ఏడాది జూలైలో హైడ్రాను తీసుకువచ్చింది. అయితే.. రాజకీయ పరమైన వివాదాలు, విమర్శలు హైడ్రాను చుట్టుముట్టాయి. అయినా.. సీఎం రేవంత్ రెడ్డి వెరవకుండా.. ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే మరిన్ని అదికారాలు కల్పిస్తూ.. తాజాగా ఆర్డినెన్స్ తెచ్చారు. దీనిని శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించనున్నారు.

## గ్యాస్ సిలిండర్లు ఉచిత..

ఆయిల్ కంపెనీ వారి సబ్సిడీ జమచేస్తారన్నారు లబ్ధిదారు నికి 24 గంటల లోపల సబ్సిడీ సొమ్ములు జమ చేయబడుతుందన్నారు..ఈ సంవత్సరం ఒక సిలిండర్ పొందాక ఆ వినియోగ దారులకి వచ్చే సంవత్సరం మూడు బ్లాకుల్లో ఉచిత సిలిండర్లు అందజేయబడ తాయన్నారు.ఏప్రిల్ ఆగస్టు మార్చి నెలలో ఈ బ్లాకులు ప్రారంభమవుతాయనీ.ఈ పథకంలో ఏ కారణం చేతనైన పేరు మిస్ అయితే వారు సంబంధిత గ్యాస్ కంపెనీని సంప్రదించవచ్చుననీ ఆమె స్పష్టం చేశారు ధాన్యం సేకరణకు సంబంధించి రాండమైజేషన్ ప్రక్రియను రద్దు చేయడం మూలంగా రైతులు తమకు ఇష్టం వచ్చిన మిల్లు లను ఎంపిక చేసుకుని ఆరు గాలం శ్రమించి పండిం చిన ధాన్యాన్ని రైతులు తర లించి అమ్ముకునే వెసులు బాటు ఉందన్నారు ధాన్యం విక్రయించే రైతులకు మొబైల్ ఫోన్లకు ఐదు సంక్షిప్త మెసేజ్లు (ఎస్ఎంఎస్ )లు కొనుగోలుకు సంబంధించి ఎప్పటి కప్పుడు తెలియ జేయడం జరుగు తుందన్నారు. రైతులు బహిరంగ మార్కెట్లో తాము పండించిన ధాన్యానికి అధిక ధర లభించినట్లయితే అమ్ము కోవచ్చునని కానీ ఆ యొక్క ధాన్యం వివరాలను సంబం ధిత రైతు సేవ కేంద్రాలలో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. నవంబర్ ఆరో తేదీ నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లాలో ప్రారంభించడం జరుగు తుందన్నారు కందిపప్పు పంచదార నవంబర్ మాసానికి అందు బాటులో ఉంచడం జరిగిందని ఎడిబుల్ ఆయిల్స్ ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ బాల సరస్వతి జిల్లా పౌర సరఫరాల అధికారి ఉద యభాస్కర్ సహాయ మేనేజర్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం/ అక్టోబర్/26/2024

www.viswamvoice.com




### కార్మికులు శ్రేయస్సే

## కూటమి ప్రభుత్వ లక్ష్యం

**శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కార్మికుల శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శాసనసభ్యులు సగృహం నందు శ్రీ వినాయక డీప్ వాటర్ పోర్ట్ కార్మిక సభ్యులకు కొండబాబు చేతుల మీదుగా వినాయక డీప్ వాటర్ పోర్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఓలేటి పాండురంగడు, సెక్రటరీ బలసాడ శ్రీను సమక్షంలో డ్యూటీ బోనస్ సొమ్ములను అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ 2019 లో ఎన్నికల్లో వినాయక డీప్ వాటర్ పోర్టు వర్కర్స్ సభ్యులు తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చారని నెపంతో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వినాయక కార్మిక సభ్యులను అనేక ఇబ్బందులు గురి చేయడం జరిగిందని, రాజకీయ కక్షతో కార్మిక సభ్యులకు అందవలసిన వేతనం బోనస్ లను కూడా నిలిపివేశారని, నేడు కూటమి ప్రభుత్వంలో శ్రీ వినాయక డీప్ వాటర్ పోర్ట్ యూనియన్ గత పాలకులు రాజకీయ కక్ష సాధింపు చర్యలో నిలిపివేసిన వేతనం, బోనస్ లను నేడు 29 సభ్యులకు సుమారు 8,050 రూపాయలు చొప్పున అందజేయడం జరుగుతుందని, గత వైసిపి పాలనలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు ఇల్లును కూడా కూల్చడం జరిగిందని, గత ప్రభుత్వం చేపట్టిన కక్ష సాధింపులో కాకినాడ నగర ప్రజలు, వ్యాపార వర్గాలు కార్మికులు అనేక విధాలుగా ఇబ్బందులకు గురయ్యారని, నేడు కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు కార్మికులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక డీప్ వాటర్ పోర్ట్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఓలేటి పాండురంగడు, బలసాడి శ్రీను, పాలేపు ధర్మారావు, చిన్నబ్బాయి, ఈశ్వరరావు, తాతీలు, తదితరులు పాల్గొన్నారు.

### కోచింగ్ తీసుకున్న ప్రతి ఒక్కరు

## ఉపాధ్యాయులు కావాలి

**కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**
**జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీఎస్సీ కోచింగ్ సెంటర్ ప్రారంభం**




**జగ్గంపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక గోకవరం రోడ్డులో గల కాపు కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 11:19 నిమిషాలకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించారు. ముందుగా సరస్వతి దేవికి,సర్వేపల్లి రాధాకృష్ణకు పూలమాలలువేసి జ్యోతి ప్రజ్వలన చేసి క్లాసులు ప్రారంభించారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న ఉచిత డీఎస్సీ కోచింగ్ ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని ముఖ్యంగా క్వాలిఫై లోనే 80 శాతం అవడం చాలా ఆనందంగా ఉందని ఇదేవిధంగా ఉపాధ్యాయ ఉద్యోగాల్లో కూడా అత్యధిక శాతం ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించాలని ఇది ప్రభుత్వం ద్వారా ఇచ్చే కోచింగ్ కాదని మా కార్యకర్తల సహకారంతో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నామని మీరు ఉద్యోగాలు సాధించి నీ తల్లిదండ్రులని జాగ్రత్తగా చూసుకోవాలని అదే మాకు మీరు కృతజ్ఞత ని అన్నారు.ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చ య్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం,తోట రవి, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, కందుల చిట్టిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, జీను మణిబాబు, జనపరెడ్డి బాబు, బుర్రి సత్తిబాబు, నీలం శ్రీను, అనుకూల శ్రీకాంత్, ఘూజింగం సత్తిబాబు, దాసరి సీతారామకృష్ణ, బత్తుల సత్తిబాబు, తోలేటి సూర్యనారాయణ,గద్దె మారుతి,క్లస్టర్ ఇన్చార్జులు,పాఠం శెట్టి మురళీకృష్ణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, పాలకుర్తి ఆదినారాయణ, యర్రంశెట్టి బాబ్జి, సర్పంచులు,అడబాల ఆంజనేయులు, సర్వసిద్ధి లక్ష్మణరావు,కమ్మిల వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ నీలం చక్రధర్, ఎమ్మెస్ మూర్తి,ఉదయ భాస్కర్ చౌదరి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఆహ్లాదకరంగా

## బోటు క్లబ్ ఉద్యానవనం



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** బోటు క్లబ్ ఉద్యానవనాన్ని ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే రీతిలో మరింత అభివృద్ధి చేయనున్నట్లు కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో బోటు క్లబ్ ఉద్యానవనాన్ని పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పరచాలని కోరుతూ ఎమ్మెల్యే నానాజీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో ఉన్న పార్కులలో బోటు క్లబ్ ఉద్యానవనం అధిక విస్తీర్ణం తో ఉందన్నారు. వాకర్స్ సౌలభ్యం కోసం బెంచీలు సమకూర్చడం జరిగిందన్నారు. ఇటీవల పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను కలిసి బీచ్ ఫెస్టివల్ నిర్వహించమని కోరగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. పట్టణ ప్రముఖులతో బీచ్ ఫెస్టివల్ ను అత్యంత ఘనంగా నిర్వహించను న్నామని అన్నారు. బోటు క్లబ్ ఉద్యానవనం అభివృద్ధి విషయమై పర్యాటక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని నానాజీ హామీనిచ్చారు చింతపల్లి సుబ్బారావు, రవిశంకర్ పట్నాయక్, ఓం నమశ్శివాయ, రాజా తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

## ఎటపాక మండల సమస్యలు పరిష్కరించండి

**ఉపాధి కూలీలందరికి 150 రోజులు పనిదినాలు పెంచాలి... పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి**

**కాంటూర్‌తో సంబంధం లేకుండా పరిహారం ఇవ్వాలి... సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ**



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎటపాక మండలంలోని గన్నవరం గ్రామంలో శుక్రవారం సీపీఐ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ పనులను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నందున పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన, వరదల వల్ల నష్ట పోయి వ్యవసాయం పనులు లేకుండా పోయాయని, విలీన ముంపు ప్రాంతంలోని నాలుగు మండలాల్లో జాతీయ ఉపాధి హామీ పని 150 రోజులకు పెంచాలని, కేవలం పోడు పట్టాలున్న కుటుంబానికి మాత్రమే 150రోజులు పని కల్పిస్తున్నారని, పోలవరం నిర్వాసిత ప్రాంతంలోని ఉపాధి హామీ కూలీలందరికి 150 రోజులు పనిదినాలు పెంచాలని, మండలంలోని పురుషోత్త పట్నం నుండి మురుమూరు వరకు వున్న గ్రామాల ప్రజలకు మిగతా మండలాల వారికి ఇచ్చిన విధంగా జీవనభృతి రూ.4800 లు ఇవ్వాలన్నారు. ఎటపాక మండలంలోని పోలవరం ప్రాజెక్టు ముంపు భూములకు, గ్రామాలకు కాంటూరుతో సంబంధం లేకుండా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా కొత్త పింఛన్ లు ఇవ్వాలని , ఇటీవల కాలంలో మరణించిన అర్హులైన వారందరికీ చంద్రన్న భీమా వెంటనే అందించాలన్నారు. నాలుగు మండలాల్లో ఉపాధి హామీ పథకంలో కొత్తగా సిసిరోడ్లు , డ్రైన్లు మంజూరు చేయాలని తెలిపారు. సచివాలయం జూనియర్ లైన్ మెన్‌లను విద్యుత్ అధికారులు పంచాయతీ పనులు, వీధి లైట్లు, మోటార్ ల నిర్వహణ పనులకు పంపడం లేదని, సర్పంచులు గ్రామస్థులతో మాటలు పడుతున్నారని ఈ విషయాన్ని త్వరలో పీవో దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఎంపీటీసీ కంటే రాజు మాట్లాడుతూ ఎంపీటీసీ పనులకు సంబందించిన అనుమతులు ఇవ్వకుండా ఎంపీడీఓ కార్యాలయం అధికారులు అలసత్వం వహిస్తున్నారని, వెంటనే అనుమతులు ఇవ్వాలని లేదంటే ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సర్పంచ్ గడ్డం భద్రమ్మ, వల్లభనేని సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్‌లపై నిఘా పెట్టండి



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** జిల్లాలో ఆడ శిశువుల పట్ల వివక్షత జరిగే ప్రాంతాలలో భ్రూణ హత్యలను నివారించడంతో పాటు డివిజన్ స్థాయిలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని , డెకాయ్ ఆపరేషన్ చెయ్యాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో వివేకానంద మీటింగ్ హాల్ నందు వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియెట్ అథారిటీ, మరియు డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ జిల్లా స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించు కోవడం చట్ట రీత్యా నేరమని, జిల్లా స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన 153 స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. ఏప్రిల్ నెల నుండి అక్టోబర్ నెల వరకు 27 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 220 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలునిర్వహించామన్నారు. పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు సంయుక్తగా గర్భిణీ స్త్రీ గృహాలను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ఒక న్యూ రిజిస్ట్రేషన్, రెండు రెన్యువల్ , 7 యాడింగ్ అఫ్ మెషిన్, యాడింగ్ అఫ్ ఎంప్లాయ్ , నూతన ఎ.ఆర్.టి. లెవెల్ -2 (ఐ.వి.ఎఫ్ కేంద్రం) కు సంబంధిచి ఈ కమిటి మీటింగ్ లో ఆమోదం తెలిపినారు. మూడోవ అదనపు జిల్లా జడ్జి పి. కమలా దేవి మాట్లాడుతూ జిల్లా లో చట్ట వ్యతిరేకం గా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ కేంద్రాల సమ చారము లేక నమోదు కానీ స్కానింగ్ కేంద్రాలు మరియు అర్హత లేని వైద్యులు వివరములు ఈ దిగువ టోల్ ఫ్రీ నెంబర్ (1800 425 3365 ) కు తెలియ చేయవలసిందిగా కొరడమైనది.

## కాకినాడ పార్లమెంట్ పరిధిలో రైల్వేస్టేషన్ల అభివృద్ధి కేంద్రం గ్రీన్ సిగ్నల్

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో నిధులు మంజూరుకు కేంద్రం ఓకే**
**త్వరలో పనులు ప్రారంభం... కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి**



**కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ పార్లమెంట్ పరిధిలో పలు రైల్వే స్టేషన్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు కేంద్రం అంగీకారం తెలిపిందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గురువారం ఢిల్లీలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. కాకినాడ జిల్లాలో కాకినాడ, తుని, సామర్లకోట రైల్వే స్టేషన్లను అత్యధునిక హంగులతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్ లు,రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రధాని మోడీ, రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన కేంద్రం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఆమోదం తెలిపిన పనులకు సంబంధించి త్వరలోనే టెండర్లు ఖరారు చేసి, త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని రైల్వే శాఖ మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే రాజధాని అమరావతికి 2, 275 కోట్లతో కొత్త రైల్వే లైన్ మంజూరు చేయడం శు భపరిణామన్నారు. 57 కి. మీ కొత్త రైల్వే లైన్ నిర్మాణం దేశంలో ప్రధాన మెట్రో నగరాలను, ఏపీలో ప్రధాన పోర్టులకు అనుసంధానం చేయడం వల్ల రాజధాని శరవేగంగా అభివృద్ధి చెందడంతో పాటు, పారిశ్రామిక అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృషితో ఏపీలో రైల్వే ప్రాజెక్ట్ ల అభివృద్ధికి కేంద్రం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం పట్ల ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

### టెన్త్ క్లాస్ విద్యార్థిని ప్రణతికి

## పుస్తకాలు వితరణ



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** శుక్రవారం జనసేన పార్టీ సిటీ సెక్రెటరీ పోలిశెట్టి అలివేలు మంగతాయారు మరియు ప్రియా పోలిశెట్టి ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ విద్యార్ధిని ప్రణతికి జనసేన పార్టీ రాజమహేంద్రవరం సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ చేతుల మీదుగా పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నగర కమిటీ సభ్యులు నగర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో 380 బాణసంచా దుకాణాలకు అనుమతి



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగా కాకినాడ జిల్లాలో 380 తాత్కాలిక బాణసంచా దుకాణాలకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని జిల్లా అగ్నిమాపక అధికారి సుబ్బారావు తెలిపారు. జిల్లాలో 19 బాణసంచా తయారీ కేంద్రాలు ఉన్నాయని అన్నారు.గత ఏడాది 490 తాత్కాలిక దుకాణాలకు అనుమతులు ఇవ్వగా ఈ సంవత్సరం 380 మంది ఔత్సాహికులు తాత్కాలిక బాణసంచా దుకాణాలు ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. కాకినాడ నగర పరిధిలో స్థానిక మెక్లారిన్ హైస్కూలు ప్రాంగణంలో 100 దుకాణాలు, బోట్ క్లబ్ పరిధిలో 24 దుకాణాలు, ప్రజల సౌకర్యార్థం మరో 4 తాత్కాలిక దుకాణాలు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో దుకాణాలు ఏర్పాటు, విక్రయాలపై అమ్మక%శీ%దారులతో సమావేశం ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు, సూచనలు అందించామన్నారు. జనావాసాలు, రద్దీ ప్రాంతాలలో బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేయరాదని,నిల్వ చేయరాదని సూచించారు. అలాగే అగ్ని నిరోధక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈనెల 29నుండి మూడు రోజులు అమ్మకాలు సాగించాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు బాణసంచా కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు, కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.

### ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి బషీర్‌కు
## ఘన సన్మానించిన పక్కలంక బులియ్య



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన మహమ్మద్ బషీర్ కు అంబాజీపేట మండలం పుల్లేటికురు ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వక్కలంక వీరభద్ర శర్మ (బులియ్య)ఘనంగా సన్మానించారు. శుక్రవారం పుల్లేటికుర్రు వక్కలంక వీరభద్ర శర్మ (బులియ్య) స్వగృహం వద్ద సీనియర్ జర్నలిస్ట్, ఎలక్ట్రానిక్ మీడియా అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మహమ్మద్ బషీర్ ను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు అనంతరం మరిన్ని ఉన్నత పదవు లో బషీర్ రాణించాలని బులీయ్య పేర్కొన్నారు. అలాగే బషీర్‌కు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం తనకు చాలా అందంగా ఉందన్నారు.

## అంబాజీపేటలో వసుగణన కార్యక్రమం ప్రారంభం



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలంలో భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు సంబంధిత. పోస్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబాజీపేట పసువైద్యాధికారి డి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మండలంలో ప్రతి ఇంటింటికి వెళ్లి గేదెలు ఆవులు మేకలు పందులు కోళ్లు మొదలగు 16 రకాల పెంపుడు జంతువులు వివరాలను పసువైద్య సిబ్బందితో వెళ్లి వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బూడిద వరలక్ష్మి డాక్టర్లు వి దీపిక జి ఆర్ ఏ ఎస్ ఎస్ శ్రీనివాస్.



### గ్రామాల్లో అంటువ్యాధులు
## ప్రబలకుండా చూడాలి
**ఎంపిడిఓ కృష్ణమోహన్**





**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, ఏ ఎన్ ఎం లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కు ఎంపీడీఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ గ్రామాల్లో ఫ్రై డే డ్రై డే నిర్వహించడం ద్వారా డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా చూడాలని ఆదేశించారు. ఓవర్ హెడ్ ట్యాంకులు 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని, పైప్ లైన్ లీకేజీల లేకుండా చూడాలని క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలన్నారు. పింఛన్లు పంపిణీ కి సిబ్బంది మ్యాపింగ్, ఆస్తి పన్ను వసూలు, తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏ ఈ సయిూద్ ఫకీర్, ఈఓ ఆర్డి యు నాగేంద్ర పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, సత్యనారయణ, శిరీష, జ్యోతి, ఏ ఎన్ ఎం లు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# రైతులకు వ్యవసాయ పధకాల అవగాహన
**- వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చేలా కృషి చెయ్యాలి**

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలో సోమేశ్వరం గ్రామ రైతు సేవా కేంద్రంలో ఆలమూరు సబ్ డివిజన్ పరిధిలో గల నాలుగు మండలాల రైతు సేవ కేంద్ర ల సిబ్బందికి ఆర్ కె వి వై (రాష్ట్రీయ కృషి వికాస యోజన) రాష్ట్రార్ పథకంలో భాగంగా శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి కె ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు సబ్ డివిజన్ ఇంచార్జ్ ఏడిఏ రమేష్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో అమలవుతున్నటువంటి పథకాలు మరియు కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించారు. ఇందులో ముఖ్యంగా ప్రస్తుత సీజన్ ఖరీఫ్ 2024 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పాటించవలసిన నియమ నిబంధనల గురించి సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గ్రామ స్థాయిలో సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఇందులో ముఖ్యంగా ఇప్పటివరకు రైతు ధాన్యం అమ్ముకోవాలి అంటే రైస్ మిల్ రాండ్మైజేషన్ ఉండేది.ఆన్లైన్లో ఏ రైస్ మిల్లు వస్తే అదే రైస్ మిల్ కి రైతు దాన్యం తీసుకొని వెళ్లవలసిన పరిస్థితి ఉండేది.ప్రస్తుతం ఈ సీజన్లో ఈ పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని తెలియపరుస్తూ,రైతుకు నచ్చిన రైస్ మిల్లును ధాన్యం కొనుగోలు సిబ్బందికి తెలియపరుస్తూ అదే రైస్



మిల్ కు ధాన్యం తీసుకెళ్లే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని, సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.దీనికి సంబంధించి రైతులలో పూర్తి అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా జిల్లా వనరుల కేంద్రం నుంచి వచ్చినటువంటి వ్యవసాయ అధికారి మనోహర్ మాట్లాడుతూ వరి పంటలో యాజమాన్య పద్ధతులు మరియు తెగుళ్ల పురుగులు యాజమాన్య పద్ధతుల గురించి వివరిస్తూ,రైతుకు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధంగా తీర్చిద్దాలని సిబ్బందికి అవగాహన కల్పించారు.రాబోవు పంటకు దాల్వా 2024-25 పంటల బీమా పథకం గురించి రైతు సేవ కేంద్ర సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో వరి పంటకు ఎకరాకు పంట రుణ పరిమితి 42000 గాను, రైతులు 1.5 శాతం అంటే 630 రూపాయలు చెల్లించాలని తెలియపరిచారు. పంటపై రుణం తీసుకున్న వాళ్లు వారి యొక్క బ్యాంకు నుండి ఈ 630 రూపాయలు ఎకరానికి పంటల బీమా కొరకు చెల్లించబడుతుందని. పంటపై రుణం తీసుకోలేని రైతులు 630 రూపాయలు మీ యొక్క సమీప మీసేవ కేంద్రాలలో గాని లేదా నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ నందు వ్యక్తిగతంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలియపరుస్తూ,మీయొక్క గ్రామాలలో రైతులందరికీ తెలియపరచాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయవరం మండలంలో వెంటూరు గ్రామ వ్యవసాయ సహాయకునిగా పనిచేసినటువంటి సూరంపూడి హేమంత్ వ్యవసాయ విస్తరణ అధికారిగా పదోన్నతి పొంది కే గంగవరం మండలానికి వెళ్తున్న సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మరియు గ్రామ వ్యవసాయ సహాయకుల తరపున సత్కరించారు. పెదపూడి మండలం నుండి గ్రామ వ్యవసాయ సహాయకుడి నుండి పదోన్నతి పై వ్యవసాయ విస్తరణ అధికారిగా రాయవరం మండలానికి వచ్చినటువంటి అడపా శివశంకర్ కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు కే ప్రభాకర్,ఏసుబాబు, లావణ్య,నాలుగు మండలాల రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## 27న శ్రీ మహిషాసురమర్ధిని అమ్మవారికి సారె సమర్పణ

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రవణం వీధిలో కొలువైన శ్రీశ్రీశ్రీ మహిషాసురమర్ధిని అమ్మవారికి ఈ నెల 27న దశమి ప్రయుక్త ఏకాదశి ఆదివారం నాడు ఉదయం 9 గంటలకు మహిళా భక్తులచే అమ్మవారికి వస్త్రాలు, పూలు, వివిధ రకాల నైవేద్యాలు, పండ్లు,స్వీట్లు,గాజులు.మొదలైన వాటితో సారె ను సమర్పించనున్నారు. అనంతరం 10 గంటలకు లలితా



సహస్రనామ పారాయణ, ఉదయం 8 గంటలకి మహిపాల వీధి వినాయకుడి గుడి వద్ద నుండి అమ్మవారి సారె ఊరేగింపు ఉంటదని కమిటీ తెలిపింది. ఆరోజు 8 గంటల లోపే భక్తులు వచ్చి ముహూర్తం సమయానికి అమ్మవారికి సారి సమర్పించాలని కమిటీ కోరింది.

### ఆచరణ సాధ్యం కాని
## టార్గెట్లను నిలిపివేయాలి
**- తపాలా ఉద్యోగుల సంఘం**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అశాస్త్రీయమైన,ఆచరణ సాధ్యం కాని రోజుకో రకమైన టార్గెట్లను వెంటనే నిలుపుదల చేయాలని తపాల ఉద్యోగుల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ప్రధాన తపాల కార్యలయం వద్ద శుక్రవారం సాయంత్రం విధులు నిర్వహణ అనంతరం నిరసన కార్యక్రమాన్ని చేశారు. గత మూడు రోజులుగా తపాలా శాఖలో గత కొంత కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిబ్బంది నల్లబ్యాడ్జిలతో తమ నిరసనను వ్యక్తం చేస్తు విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్బంగా తపాల శాఖ ఎన్ఎఫ్‌పీఈ నేతలు మాట్లాడుతూ ఎన్ఎఫ్‌పీఈ, ఏఐపీఈయూ గ్రూప్ సీ సంఘాల గుర్తింపును కేంద్ర ప్రభుత్వం తక్షణమే పునరుద్దరించాలని కోరారు. 8వ వేతన సవరణ కమిటీని వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ ఓపీఎస్ విధానాన్ని తిరిగి పునరుద్దరించాలని, అన్నికేడర్లలో ఖాలీగా ఉన్న పోస్టులను తక్షణం భర్తీ చేయాలని కోరారు. సక్రమైన రీతిలో డాక్ కర్మయోగి,ఐగాట్ కర్మయోగి శిక్షణా కార్యక్రమాలను చేపట్టాలని, కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని కోరుతూ నినాదాలు చేశారు. యూనియన్ నేతలు కొండపల్లి సూర్యనారాయణ, రాంబాబు, సాయికృష్ణ, రామారావు, రాయుడు, గణపతి, గంగరాజు, గౌతమ్, సీతామహలక్ష్మి, రాజేశ్వరి, వెంకటరమణ, సురేష్, సీహెచ్ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖలో పదోన్నతులు

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వ్యవసాయ విస్తరణాధికారిగా పనిచేస్తున్న పీవీ శ్రీనివాస్ వ్యవసాయ అధికారిగా పదోన్నతి వచ్చింది. ఆయన పెద్దాపురం పిఏ టు ఏడీఏగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్నారు. అలానే చినకొండేపూడి రైతు సేవ కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకు రాలుగా పనిచేయుచున్న ఎన్. గురుప్రియ సీతానగరం మండలం క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారిగా, గాడాల గ్రామం వ్యవసాయ సహాయకుడిగా పని చేయుచున్న శాంసన్ కోరుకొండ క్లస్టర్‌కు వ్యవసాయ విస్తరణ అధికారిగా పదోన్నతి పొంది ఉన్నారు. వీరి పదోన్నతులపై తోటి ఉద్యోగులు పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి
## ఆర్థిక సాయం అందించిన బత్తుల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 16.60 లక్షల రూపాయల ఆర్థిక సాయం రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అందించారు. సీతానగరం మండలం ఇనుగంటివారి పేట గ్రామానికి చెందిన జయ వరకు విజయ కుమారికి 27,070రూ"ల చెక్కును, అదే గ్రామానికి చెందిన బిక్కిన విజయ భాస్కరరావుకు 30 వేలరూపాయిల చెక్కును, సీతానగరం మండలం రఘుదేవపురానికి చెందిన బొబ్బిరెడ్డి ముని కుమారికి 20వేల రూపాయల విలువైన చెక్కును, సింగవరం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి రమాదేవికి 25 వేల రూపాయల విలువైన చెక్కునుఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అందించారు. ఇవే కాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న చాలామందికి ఇప్పటికీ సీఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించిన చెక్కులు మరియు ఎల్ ఓ సి పత్రాలు స్వయంగా బత్తుల బలరామకృష్ణ అందజేశారు. ఆపదలో నిజమైన నాయకుడు తమ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని, సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని కష్ట కాలంలో ఆదుకున్న సీఎం చంద్రబాబు నాయుడు కు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## రెడ్డిపల్లిలో భారత పశు గణన కార్యక్రమం

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం మండలం రెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహిస్తున్న భారత్ పశుగణన కార్యక్రమం శుక్రవారం జరిగింది. గ్రామంలో గేదెలు.ఆవులు. మేకలు. పందులు, కోళ్లు. మొదలగు 16 రకాల పెంపుడు జంతువులు ఎన్ని ఉన్నాయ్ అన్న దానిపై వివరాలను సచివాలయం సిబ్బంది సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్తి ఆదిలక్ష్మి సూరిబాబు. శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే మనోహర్. కార్యదర్శి స్వాతి. వీఆర్వో గంధం



దొరబాబు. వ్యవసాయ శాఖ అధికారిని ఎన్ వెంకటలక్ష్మి. వెటర్నరీ అసిస్టెంట్ షేక్ అమీర్. సచివాలయం సిబ్బంది లావణ్య. ఆర్ మహేష్. పాల్ ఎన్ సతీష్. సలాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

### బిజెపి ప్రధాన కార్యదర్శి
## నూకల మధుకర్‌ని కలసిన జనసేన నాయకులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ రాష్ట్ర సంఘటన బిజెపి ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్ జి ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు బిజెపి జిల్లా ఇన్చార్జి పొట్లూరు రామ్మోహన్ బిజెపి రాష్ట్ర ఉద్యక్షులు మానేపల్లి అయ్యా జీవమా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు బిజెపి అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ కర్రీ చిట్టిబాబు గుంటూరు జిల్లా ఇన్చార్జి తమలంపూడి రామ కృష్ణారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం గని శెట్టి వెంకటేశ్వరరావు జనసేన నాయకులు లింగోలు పండు ఆర్డీఎస్ ప్రసాద్ వాకపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

## రామచంద్రపురంలో టిడ్కో ఇల్లు అందించిన మంత్రి సుభాష్
**- ఆనందం వ్యక్తం చేసిన నిరుపేద కుటుంబాలు - నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణి**
**- అనారోగ్య బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించిన కార్మిక శాఖ మంత్రి**

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలోని మూడు నిరుపేద కుటుంబాలకు టిడ్కో గృహాలు అందజేయడం జరిగిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.శుక్రవారం రామచంద్రపురం కొత్తూరులో ముగ్గురు నిరుపేదలకు టిట్కో గృహాలను అందజేసే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. తొలుత రిబ్బన్ కట్ చేసి ముగ్గురు లబ్ధిదారుల కుటుంబాలతో మంత్రి గృహప్రవేశం చేయించారు. మంత్రి మాట్లాడుతూ, రామచంద్రపురం పట్టణంలోని మూడు నిరుపేద కుటుంబాలకు టేట్కో గృహాలు మంజూరు చేసి అలాట్మెంట్ లెటర్లు అందించడం జరిగిందన్నారు. వీరిలో మామిడి దుర్గమ్మ కుటుంబం రామచంద్రపురం పట్టణం పెద్ద వంతెన దగ్గర గల వెల్ల రోడ్డు చెట్టు కింద గత పది సంవత్సరాలుగా సిమెంటు తూరలో నివాసముంటున్నారని, వారికి గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈరోజు సింగిల్ బెడ్ రూమ్ టిట్కో గృహాన్ని





కేటాయించడం జరిగిందన్నారు. రామచంద్రపురం పట్టణానికే చెందిన చిన్న వయసులోనే భర్త చనిపోయి ఇబ్బందులు పడుతున్న దోమలపాటి నవిత,నిరుపేదరాలైన కొమ్మూరి ప్రమీల కు కూడా సింగిల్ బెడ్ రూమ్ టిట్కో గృహాలను అందజేశామన్నారు. వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖ సహకారంతో 90 శాతం రాయితీతో పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు.

**సిఎం రిలీఫ్ ఫండ్ అందించిన మంత్రి సుభాష్**

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఇద్దరు వ్యక్తులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. రామచంద్రపురం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని క్యాంప్ ఆఫీసులో అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 40 వేల రూపాయల చెక్కును అనుసూరి రాంబాబుకు, 75699 రూపాయల చెక్కును గుత్తుల ముత్యాల రాజుకు మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ ఓమ్మి అయ్యప్ప నాయుడు,టిడ్కో సిఎల్టిసి బిందు మాధవి,ప్రజా ప్రతినిధులు అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



### బాదిత కుటుంబానికి జెకె సిటీ చైర్మన్
## జమాల్ ఖాన్ రూ.5 వేలు వితరణ

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు మండల కేంద్రంలో అస్వస్థకు గురై మృతి చెందిన లక్ష్మి కుటుంబానికి జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలను అందజేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ భద్రాచలం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన లక్ష్మి మృతదేహాన్ని చింతూరు తరలించగా పలువురు కుటుంబాన్ని సందర్శించి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకేసి ట్రస్ట్ సభ్యులు ఎస్ కే రియాజ్. షారుక్ తదితరులు పాల్గొన్నారు.




## వృద్ధులకు, వికలాంగులకు నిత్యవసరాలు అందజేత

**- పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో**

**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టణానికి చెందిన పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం వృద్ధులకు , వికలాంగులకు బియ్యం , నిత్యావసర వస్తువులు అందజేశారు. దాతృత్వంతో దుర్గాస్వీట్స్ యజమాని బిర్రు సుధాకర్ సహకరించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ భానుప్రసాద్ దంపతులు పాల్గొని నిత్యవసర వస్తువులు వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ సభ్యులు కోటా ప్రభాకర్రావు , కలిశెట్టి శ్రీనివాసరావు , మారం ఈశ్వర్ రెడ్డి , రాణి , ప్రకాష్ , పున్నమయ్య, నాని , కుమారి తదితరులు పాల్గొన్నారు.







### అన్నసంతర్పణకు
## జ్యోతుల విరాళం రూ.2,000



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి మండలం కుతుకుమిల్లి ఆంజనేయస్వామి ఆలయ అన్న సంతర్పణ నిర్వహణకు రూ. 2000 లను విరాళంగా జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ ఆలయ అభివృద్ధి కమిటి పెద్దలకు అందజేశారు. దసరా దేవీ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ ముగింపు అనంతరం ఆలయం వద్ద శుక్రవారం భారీ అన్న సంతర్పణను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జ్యోతుల హాజరు అయ్యారు. ముందుగా ఆంజనేయ స్వామిని దర్శించుకుని, పూజల్లో పాల్గొని, పురోహితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని అన్ని సంతర్పణలో స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ అన్న సంతర్పణకు తన వంతు వివిధ విరాళంగా రూ. 2,000 నగదును ఆలయ అభివృద్ధి కమిటి పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటి మాజీ చైర్మన్ కందా శ్రీనివాస్, జ్యోతుల సీతారాంబాబు, ఆలయ కమిటి సభ్యులు, పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

**- త్వరలోనే క్రీడా మైదానంలో సమస్యలన్నిటికి పరిష్కారం - ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాం - ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం**

**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే తెలంగాణ జన సమితి పార్టీ ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. భద్రాచలంలో పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన ముందుగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వాకర్స్‌తో, క్రీడాకారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వాకర్స్, క్రీడాకారులు ఆయన దృష్టికి పలు సమస్యలను తీసుకొని వచ్చారు. ముఖ్యంగా కాలేజీ గ్రౌండ్ నందు టాయిలెట్స్, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, క్రీడాకారులకు వాకింగ్ ట్రాక్ తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు, కొంతమంది యువకులు తాము అథ్లెటిక్స్‌గా అనేక పథకాలు సాధిస్తున్నామని తమకు సరైన అథ్లెటిక్ ట్రాక్ లేకపోవడం వలన గాయాల పాలవుతున్నామని ఆ సమస్యను పరిష్కరిస్తే మరెన్నో ఉన్నత పథకాలు సాధించేందుకు వీలవుతుందని ఆయనకు తెలిపారు. సానుకూలంగా సమస్యలను విన్న ప్రొఫెసర్ కోదండరాం కాలేజీ గ్రౌండ్ సమస్యలను తమ పార్టీ నియోజకవర్గ నాయకులు పూనెం ప్రదీప్, రేపాక రామారావుల ఆధ్వర్యంలో ఆ సమస్యలపై ఇప్పటికే



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. త్వరలోనే క్రీడా మైదానంలో సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన ప్రభుత్వ గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించి అక్కడ విద్యార్థినులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా అక్కడ వారికి అందుతున్న సౌకర్యాల గురించి, కావలసిన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు ఆయనకు పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. వాటిని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన భద్రాద్రి రామయ్యను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ధ్వజ స్తంభంకు నమస్కరించుకొని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అర్చకులు ఆయనకు లక్ష్మీతాయారు అమ్మ వారి సన్నిధిలో వేద ఆశీర్వచనము చేసి స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన



ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు గురించి దేవస్థానం ఈవో రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధి విషయంలో తప్పక ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. 1969లో తొలితరం, ప్రిన్సిపల్ తిప్పన సిద్ధులు ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ప్రొఫెసర్ కోదండరాం ఆలయ దర్శనం అనంతరం నేరుగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీజె ఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్ ఛార్జ్ గోపగాని శంకర్రావు , మల్లెల రామనాథం , భద్రాచలం నియోజకవర్గ కోఆర్డినేటర్లు పూనెం ప్రదీప్ కుమార్, రేపాక రామారావు గుప్తా, నాగిరెడ్డి, నబి సాహెబ్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వంశీ దేశఖ్యాతిని చాటడం
## మనందరికీ గర్వకారణం

**- మోడెం వంశీని అభినందించిన మంత్రి సీతక్క**
**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్**



**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఒక నిరుపేద క్రీడాకారుడైన మోడెం వంశీ దేశఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటడం మనందరికీ గర్వకారణమని రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణ శిశు సంక్షేమ శాఖామంత్రి ధనసరి సీతక్క కొనియాడారు. పట్టణంలోని సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశీ అనే ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడిని శుక్రవారం మంత్రి సీతక్క ప్రత్యేకంగా అభినందించారు. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని , భద్రాద్రికొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ , కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజిని కూడా మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి , వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణప్రసాద్ , మహంతి వెంకట కృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్ ) , భోగాల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో ఇండస్ట్రీ ఇంట్రాక్షన్ ప్రోగ్రాం





**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** జెఎన్టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం అలూమ్ని ఆడిటోరియం నందు జెఎన్ టియుకె ఐఐఐపి&టి డైరెక్టరేట్ మరియు అమెరికన్ టెలిఫోన్ & టెలిగ్రాఫ్ (ఏటి &టి) కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో యుసిఇకెలోని బీటెక్ సిఎస్ఈ, ఈసిఈ తృతీయ సంవత్సరం, ఆఖరి సంవత్సరం విద్యార్థులకు ఇండస్ట్రీ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ.బి.టి. కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఏటి&టి కంపెనీ ఆసియా-పసిఫిక్ రీజనల్ హెడ్ శ్రీమతి పద్మజా శ్రీరామ్, సీనియర్ స్పెషలిస్ట్ శ్రీ ఎస్. గోపీనాథ్ రిసోర్స్పర్సన్స్ గా వ్యవహరించారు. యుసిఇకె ట్రైనింగ్ & ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. కరుణ అరవ కార్యక్రమానికి కో-ఆర్డినేటర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏటి&టి ఆసియా పసిఫిక్ రీజనల్ హెడ్ శ్రీమతి పద్మజా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ టెలిఫోన్ సేవలకు అమెరికాలోని ఏటి&టి కంపెనీ పేరుగాంచడంతో పాటు ప్రపంచంలో మూడవ అతిపెద్ద టెలికమ్యూనికేషన్స్ కంపెనీ అని తెలిపారు. మనం ఉన్నతస్థాయికి ఎదిగేందుకు రాజీలేకుండా సరైన క్రమపద్ధతిలో పని చేయడంతో పాటు ఎటువంటి పనిలోనైనా చిన్న మార్పుతో ప్రారంభిస్తే అది ప్రపంచాన్ని ప్రభావితం చేయగలదన్నారు. ఏటిటి సీనియర్ స్పెషలిస్ట్ శ్రీ ఎస్. గోపీనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్‌తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, భావవ్యక్తీకరణ అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ఏటిటి కంపెనీ ఆసియా పసిఫిక్ రీజనల్ హెడ్ శ్రీమతి పద్మజా శ్రీరామ్, సీనియర్ స్పెషలిస్ట్ శ్రీ ఎస్. గోపీనాథ్‌లు విసి ఛాంబర్‌లో ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్ జి. మురళీకృష్ణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఏటిటి కంపెనీ కార్యకలాపాలను, చేపడుతున్న ప్రాజెక్టును వివరించారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి. రవీంద్రనాథ్, ఐఐఐపి &టీ డైరెక్టర్ ప్రొ. బి.టి. కృష్ణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్రావు, సిఎస్ఈ విభాగాధిపతి ప్రొ. ఎన్. రామకృష్ణయ్య, ఈసిఈ విభాగాధిపతి డా. బి. లీలాకుమారి, యుసిఇకె ట్రైనింగ్ ప్లేస్మెంట్ అధికారి డా. కరుణ అరవ, సిఎస్ఈ, ఈసిఈ విభాగాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

### చేనేతలకు
## రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

**- బీసీల కులగణన చేపట్టాలి**




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక సంస్థలు, పాలక వర్గాలు కూర్పులో చేనేతలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ కోరింది. స్థానిక వెంకీ రెసిడెన్సీలో శుక్రవారం ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాకినాడ పార్లమెంటు పరిధిలో ఉన్న చేనేత సంఘాలు, చేనేత కుల సంఘాల నాయకులతో మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు పప్పు దుర్గా రమేష్ మాట్లాడుతూ కాకినాడ పార్లమెంటు పరిధిలో చేనేతలకు జరుగుతున్న అన్యాయంపై రాష్ట్ర సీఎం చంద్రబాబు, డిప్యూటీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం చేపట్టాలని పార్లమెంటు పరిధిలో ఉన్న కూటమి ప్రజాప్రతినిధులకు కూడా తెలియజేస్తామన్నారు. కాకినాడ పార్లమెంట్లో కూటమి విజయంలో ప్రధాన పాత్ర పోషించిన చేనేతలకు స్థానిక సంస్థలలో, రాష్ట్ర, జిల్లా, స్థానిక స్థాయి నామినేటెడ్ పదవులలో జనాభా దామాషా ప్రకారం తగిన ప్రాధాన్యత అవకాశాలు ఇవ్వాలిని, బీహార్ మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర కుల గణన నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీవర్స్ నేతలు జగ్గారపు మల్లికార్జున్, కొల్లు వెంకటేశ్వరరావు, చిల్లపల్లి గణపతి, పొన్నగంటి సత్యన్నారాయణ, పసగడుగుల శేషగిరిరావు, ఇమ్మంది చంద్రరావు, పలివెల లక్ష్మి, తిప్పాని స్వరూప్, కడారి వరలక్ష్మి, మంచింశెట్టి నటరాజ్, వల్లభదాసు శివాజీ గణేష్, పందిరి చంద్ర, పొన్నగంటి రామారావు పాల్గొన్నారు.

### 20 పడకల తలసేమియా
## సికిల్ సెల్ వార్డు ప్రారంభం

**- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా - ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో వైద్య సేవలు మెరుగుపరుస్తాం - వ్యాధి నిర్ధారణ పరికరాలు అందిస్తున్న ఐ టి సి కి అభినందనలు - ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ**



**భద్రాచలం, విశ్వ వాయిస్ న్యూస్ :** భద్రాచలం పట్టణంలోని ఐఆర్.సిఎస్ బ్లడ్ సెంటర్‌ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ కోటా నుండి రూ.46 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన 20 పడకల తలసేమియా సికిల్ సెల్ ఎనిమియా వార్డును ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ తలసేమియా సికిల్ సెల్, ఎనిమియా వ్యాధిని అరికట్టుటకు ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. 21 సం.ల నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతూ నెలకు ఒకసారి రక్తం ఎక్కించుకుంటూ జీవితం కాపాడుకుంటున్న వెంకటరామమ్మ, ప్రవర్మ, ఇందు, సంపత్, కార్తికేయలను పరామర్శించి నూతన దుస్తులు అందజేశారు. అనంతరం ఐఆర్.సిఎస్ భద్రాద్రి జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ మాజీ గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ తెలంగాణ రాష్ట్ర గిరిజనుల అభివృద్ధి కొరకు వార్డు నిర్మాణానికి



గతంలో శంకుస్థాపన చేయగా ప్రస్తుతం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సహకారంతో పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పాటిల్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ , ఫారెస్టు డెవెలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నర్ కె.వెంకటేష్ , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ కె.రోహిత్ రాజ్, ఐటిడిఏ పిఓ బి.రాహుల్, డా.వై.భాను ప్రసాద్, జి.రాజారెడ్డి, డా.పి.రాజశేఖర్, ఎస్ఎన్ వి రామారావు, జి.సుధాకరరావు, డా.జి.వి.వి.సుదర్శన్‌రావు, డా. బి.జయభారతి, డా.వి.కామేశ్వరరావు, పాకాల దుర్గా ప్రసాద్, ఎంవిఐ సంగం వెంకట పుల్లయ్య, రొటేరియన్ అబ్రహం, ఎ.సత్యనారా యణ, బి.వెంకటరెడ్డి, మారుతి నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### మండలంలోని పలు పంచాయితీ కార్యాలయాల నందు
## స్వచ్ఛభారత్ కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోని పలు గ్రామాలలో ఉన్న పంచాయతీ కార్యాలయాల్లో జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమం లో అధికారులు, సర్పంచులు పాల్గొని కార్యాలయాల పరిసరాలను శుభ్రపరిచారు. కూనవరం గ్రామంలో కూనవరం మేజర్ పంచాయతీ పరిధిలో జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ హేమంత్కుమార్,ఐవో ఆర్‌డి సురేష్ కుమార్ మరియు పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. చిన్నార్కురు గ్రామంలో చిన్నారుకూరు సచివాలయం ఆవరణలో జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సున్నం అభిరామ్,



వీఆర్వో ధర్మరాజు, పంచాయతీ సెక్రెటరీ మణికంఠ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. పోచవరం గ్రామంలో పోచవరం గ్రామ సచివాలయం నందు జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో శ్రమదానంలో సచివాలయ సిబ్బంది, సర్పంచ్,అంగన్వాడీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఫ్యూచర్ -2024 సైన్స్ స్కేర్
## ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలకు సంబంధించి శుక్రవారం పిఠాపురం జగ్గయ్యపేట అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న ఫ్యూచర్ -2024 సైన్స్ స్కేర్, ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. అంబేద్కర్ గురుకుల పాఠశాల అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తొలుత పాఠశాల ఆవరణంలో ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గురుకుల పాఠశాల సమన్వయ అధికారి జి.వెంకటరావు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసు వినిల్ కుమార్,



పిఠాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బీవీ.వెంకట త్రివేణి, ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రమాణాలు సాధించిన
## సీతానగరం డిగ్రీ కళాశాల : ప్రిన్సిపాల్ చిట్టిబాబు

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రంలో గల డిగ్రీ కళాశాల ఎన్ ఏ ఏ సి మరియు బి ప్లస్ ప్లస్ రాష్ట్రస్థాయిలోనే అత్యుత్తమ ప్రమాణాలు కలిగి ఉన్నత విద్యార్హతలు కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధనలతో సరస్వతి నిలయంగా అనేకమంది విద్యార్థుల భవితను ఉజ్వలంగా ప్రకాశింప చేసే విధంగా పని చేస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టిబాబు ఓ ప్రకటనలో విలేకరులకు తెలిపారు. సీతానగరం మండల విద్యార్థులు డిగ్రీ విద్యను పొందేందుకు దూర ప్రాంతాలకు వెళ్ళకుండా సమీప ప్రాంతంలో ఉన్న డిగ్రీ కాలేజీ నందు అడ్మిషన్ పొందాలని విద్యార్థులకు తెలియజేస్తున్నానని ప్రిన్సిపాల్ తెలిపారు.



## నవంబర్ 2న మందకృష్ణ రాక

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరంలో నవంబరు 2న జరిగే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మాదిగల ఆత్మీయ సమావేశంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు గురువారం జిల్లా కార్యాలయం వద్ద జరిగిన సన్నాహక సమావేశంలో ఎమ్ ఆర్ పీ ఎస్ రాష్ట్ర నాయకులు ముమ్మిడివరపు చిన సుబ్బారావు మాదిగ,వైరాల అప్పారావు మాదిగ మాట్లాడారు.మూడు జిల్లాలకు చెందిన మాదిగలు హాజరై సమావేశం విజయవంతం చేయాలన్నారు.






శనివారం/26/అక్టోబర్/2024
www.viswamvoice.com

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


## భవన నిర్మాణ కార్మికుల
## సమస్యలను పరిష్కరించాలి

- కార్మిక సంక్షేమ బోర్డుని ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలి
- బొజ్జ రామకృష్ణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఎలక్ట్రికల్ సోదరుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షులు బొజ్జ రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఏదైతే ఎన్నికల్లో మేనిఫెస్టోలో పెట్టి ఉన్నారు అది వంద రోజుల్లో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు.మరి ప్రభుత్వం వచ్చి సుమారుగా ఐదు నెలలు అయినప్పటికీ ఇప్పటి వరకు కార్మికులకు ఒక నోటిఫికేషన్ కూడా విడుదల చేయక పోవడం చాలా బాధాకరం..అలాగే సంక్షేమ బోర్డు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వెంటనే సంక్షేమ బోర్డు ని పునరుద్ధస్తామని అలాగే కార్మికులకు ఏదైతే సంక్షేమ ఫలాలు ఉన్నాయో అవన్నీ కూడా మేము నెరవేరుస్తాం ప్రభుత్వం వచ్చిన తర్వాతనే సంకేతం ఇచ్చి ఉన్నారు. దాని జరిమిలా ఈరోజున కొచ్చి భవన నిర్మాణ కార్మికులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా కార్డు రప్పించుకోవడం తప్ప దీని వల్ల మాకు ఒక మ్యారేజ్కి అని ఒక డెలివరీ స్కీమ్ గాని ఒక సహజ మరణానికి గాని యాక్సిడెంట్ మరణానికి గాని యాక్సిడెంట్ అయితే నష్టపరిహారం గాని అలాగే కార్మికులకు పిల్లలు చదువుకునే మెత్తం స్కాలర్షిప్ గాని ఎన్ఎసి నేషనల్ అకాడమీ కోర్సులో ట్రైనింగ్ విధానం గాని ఇవన్నీ కూడా మాకు ఈరోజు వరకు కూడా అందటం లేదు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ భవన నిర్మాణ కార్మిక సంఘాల సమైక్య తరపున డిమాండ్ చేస్తున్నాము, ప్రభుత్వం ఆలోచన చేసి సమస్యను పరిష్కరించవలసిందిగా రామకృష్ణ కోరారు.

## శ్రీసిద్ధి వినాయక ఆలయ పునరుద్ధరణకు భూమి పూజ

- ఆదిరెడ్డి కుటుంబం బాధ్యత తీసుకుని నిర్మిస్తున్నాం - కష్టారిజిత సొమ్ములతోనే కడుతున్నాం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు - ఎమ్మెల్యే వాసు నిర్ణయంపై అన్నపూర్ణమ్మ పేట వాసుల ఆనందహేల




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అన్నపూర్ణమ్మపేటలోని తోటవీధిలో శిథిలావస్థలో ఉన్న శ్రీసిద్ధి వినాయక గుడి పునర్నిర్మాణానికి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గురువారం ఉదయం భూమి పూజ చేసారు. పేదలకు చీరలు పంపిణీ చేసారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ చాలా ప్రాచీనమైన , విశిష్టమైన ఈ గుడి 2019లో శిథిలావస్థకు చేరడంతో గుడి పునర్నిర్మాణం చేయమని ఈ ప్రాంత వాసులు అడిగారని తెలిపారు. 2019లో నెగ్గినప్పటికీ కొన్ని అనివార్య కారణాల వలన ఐదేళ్లు చేయలేక పోయినా, స్వామి ఆశీస్సులు ఇప్పుడు ఉన్నాయని భావిస్తున్నానని అన్నారు. 2024ఎన్నికల్లో తాను నెగ్గడం వలన స్వామికి సేవచేసే భాగ్యం కల్గిందని, అందుకే పునః ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా అందరూ కూడా ఈ ఆలయాన్ని నిర్మించే అవకాశం తనకు కల్పించడం ఒక అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో విఘ్నలు తొలిగి ఈ ప్రాంత ప్రజలు ప్రశాంత జీవనం సాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఆలయ పునర్నిర్మాణ బాధ్యతను ఆదిరెడ్డి కుటుంబం తీసుకుంటోందని ఆయన హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. గత పాలకుల మాదిరిగా తమకు ఏ విధమైన రాబడులు లేవని ఆయన వ్యాఖ్యానించారు. కేవలం కష్టార్జితంతోనే సంపాదించిన సొమ్ముతో నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. మేము ఇచ్చిన దానితోనే పెద్దమనసుతో ఈ ప్రాంత వాసులు కూడా నిర్మాణం చేయించుకుంటున్నారని అన్నారు. మాలే విజయలక్ష్మి మాట్లాడుతూ ఈరోజు తమ జన్మ తరించిన రోజు అని పేర్కొన్నారు. ఈ ఆలయాన్ని పునర్మిస్తున్న ఆదిరెడ్డి కుటుంబానికి పాదాభి వందనం చేసుకుంటున్నామని తెలిపారు. ఆదిరెడ్డి కుటుంబం అంటేనే ఆదరించే కుటుంబమని, ఎక్కడ చూసిన గుడులు, బడులు గానీ నిర్మించడంలో ముందుంటారని ఆమె వివరించారు. రాజమండ్రి నగరంలో ఎన్నో గుడులు కట్టించారని ఆమె చెప్పారు. భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది విద్యార్థులకు విద్యాదానం చేస్తున్నారని ఆమె గుర్తుచేశారు. ఎవరు ఏ సాయం అడిగినా



లేదు, కాదు అనకుండా సాయం చేస్తున్నారని ఆమె తెలిపారు. 20ఏళ్లుగా శ్రీ సిద్ధి వినాయక గుడిని పునర్నిర్మించాలని కోరికగా ఉంటూ వచ్చిందని, అది ఇప్పుడు ఆదిరెడ్డి కుటుంబం వలన కార్యరూపం దాలుస్తున్నందుకు ఆనందంగా ఉందని ఆమె అన్నారు. గతంలో భావానిని ఎలా నెగ్గించామో అలాగే మిమ్మల్ని కూడా ఇంకా ఎక్కువ మెజార్టీతో నెగ్గిస్తామని చెప్పి నెగ్గించామని ఆమె తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఏడులక్షల రూపాయలతో గుడి పునర్నిర్మాణం ఎమ్మెల్యే వాసు చేస్తున్నారని ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తురకల నిర్మల, గొర్రెల సత్యరమణి, కూరాకుల తులసి,చొక్కాకుల శ్రీను,రమణి,కిలపర్తి నాగభూషణం, పేరుశెట్టి సత్తిబాబు, బాలనాయుడు, ఫణి కుమార్, కుమారి,లక్ష్మి, భవాని, సత్య, వీరవేణి, రామలక్ష్మి, 31వ వార్డ్ తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీ తెలుగులో 'డబుల్ ఇస్మార్ట్' సినిమా

- ఈ ఆదివారం సాయంత్రం 6.గంటలకు
- డైరెక్టర్ పూరీ జగన్నాథ్, హీరో రామ్ పోతినేని కాంబినేషన్




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ఎప్పుడూ ముందుండే జీ తెలుగు ఈ వారం మరో కొత్త సినిమాతో వచ్చేస్తోంది.ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన మాస్ ఎంటర్టైనర్ 'డబుల్ ఇస్మార్ట్' సినిమాను ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అందిస్తోంది. అద్భుతమైన కథ, కథనంతోపాటు పూరీ జగన్నాథ్ డైరెక్షన్, రామ్ నటవిశ్వరూపంతో బాక్సాఫీస్ వద్ద మంచి మార్కులు కొట్టేసిన డబుల్ఇస్మార్ట్, ఈ ఆదివారం(అక్టోబర్ 27న) సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో మాత్రమే! పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా కథ అంతర్జాతీయ మాఫియా డాన్ బిగ్ బుల్ (సంజయ్ దత్) చుట్టూ తిరుగుతుంది.అతను గ్లియోమా నిర్ధారణ అయిన తర్వాత మరణం నుండి తప్పించుకోవడానికి ఆరాటపడతాడు. అతని జ్ఞాపకశక్తిని మరొకరి మెదడుకుబదిలీ చేయడం వల్ల అతను అమరుడవుతాడని ఒక శాస్త్రవేత్త సూచించడంతో అందుకు సరిపోయేవ్యక్తికోసం అన్వేషణ మొదలవుతుంది. ఆ అన్వేషణలో హైదరాబాద్ లోని శంకర్ (రామ్ పోతినేని)సరైన వ్యక్తిగా గుర్తించడంతో బిగ్బుల్ మెమరీ ట్రాన్స్ ఫర్ జరుగుతుంది, ఆ తర్వాత ఏం జరుగుతుందనే విషయం తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే డబుల్ ఇస్మార్ట్ సినిమాచూడాల్సిందే. రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన ఈ సినిమాలో సంజయ్ దత్, గెటప్ శ్రీను, అలీ, షాయాజీ షిండే, ఝాన్సీ వంటినటులు కీలక పాత్రలు పోషించారు. ఈ మాస్ఎంటర్టైనర్ని జీ తెలుగు వేదికగా ఈ ఆదివారం మీరూ తప్పకుండా చూడండి.

## ఇసుక అక్రమ తవ్వకాలు నిలిపివేయాలని కోరిన
## సొసైటీ సెక్రటరీపై ఇసుక ట్రాక్టర్ల యజమానుల అమానుషం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని ముగ్గళ్ళ గ్రామ దళితుల సొసైటీ మరియు దళితుల లంక పట్టా భూముల ఇసుక రాంపు నుండి కొందరు ట్రాక్టర్ల యజమానులు అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని స్థానిక సొసైటీకి పలువురు రైతులు తెలియజేయడంతో ఈ ప్రాంతం నందు ఇసుక తవ్వకాలకు రెవెన్యూ అధికారుల అనుమతులు లేవని ప్రశ్నించడంతో సొసైటీ సెక్రటరీ మట్టాడి వెంకటరమణపై దాడికి దిగి అస్వస్థతకు గురిచేసారని వెంకట రమణ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా మట్టాడి వెంకటరమణ ఓ ప్రకటనలో విలేకరులకు తెలుపుతూ ముగ్గళ్ళ గ్రామం నందు ఇసుక విధానానికి తూట్లు పొడుస్తూ కొందరు అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని అన్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇసుక ట్రాక్టర్లతో ముగ్గళ్ళ ఇసుక ర్యాంపు నుండి అనుమతులు లేకుండా కొందరు ట్రాక్టర్ల యజమానులు ఇసుకను తరలిస్తూ ఇసుక మాఫియా చెలరేగుతూ దర్జాగా వ్యాపారం చేసుకుంటున్నారని అన్నారు. దళిత రైతుల సొసైటీల నుండి ఎందుకు ఇసుకను తరలిస్తున్నారని ప్రశ్నించడంతో నాపై దాడికి దిగడం జరిగిందని దాంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ హాస్పిటల్ నందు వైద్య సేవలు పొందుతున్నానని రమణ తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ ర్యాంపు వద్ద ఇసుక అక్రమ తవ్వకాలు చేపట్టి ప్రమాదకర గోతులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని రమణ అన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్య సేవలు పొందుతున్న మట్టాడి వెంకటరమణను బిజెపి పార్టీ నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి,బిజెపి పార్టీ మండల సెక్రెటరీ పెరుగు శ్రీనివాస్,బిజెపి పార్టీ గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ పరిమి ఉమాదేవి పరామర్శించారు.



## రీ- సర్వే సమస్యల పరిష్కారానికే
## రెవెన్యూ గ్రామ సభలు - సుస్వాగతం



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని రైతులు తమ పొలాలకు సంబంధించి ఏ సమస్యలు ఉన్న పరిష్కరించడానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తాసిల్దార్ సుస్వాగతం తెలిపారు. శుక్రవారం మండలంలోని పశ్చిమ గోనగూడెం, రాఘవపురం గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జగనన్న భూ సర్వేలో అనేక లోపాలు ఉన్నాయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆ లోపాలను సరిచేసి, రైతులకు సంబంధించిన పొలాల సమస్యలు పరిష్కరించడానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. రైతులు రీస్ సర్వేలోని సమస్యలతో పాటు వన్ బి, అడంగల్, సరిహద్దు సమస్యలు పొలాలకు సంబంధించిన ఏ సమస్యలో ఉన్న ఈ గ్రామసభల ద్వారా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. పశ్చిమ గోనగూడెం గ్రామంలో 24, రాఘవపురం గ్రామములో 23 సమస్యలు రైతుల నుంచి అందాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రొంగల దేవిక శ్రీనివాస్, ముంద్రు గాంధీ, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ డాక్టర్ అంబటి రజిని, కె ఆనంద్, వి తాన్య, కే ఫణి కుమార్, బెన్నీ ప్రవీణ్, బి విశ్వనాథం, కుచ్చు చెల్లారావు, కొయ్యే సామ్యూల్, బొమ్ముల గంగరాజు, మామిళ్ళపల్లి శివన్నారాయణ (బన్ను) వీఆర్వో సూర్యకుమారి, సెక్రెటరీ భాగ్యలక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు

## వర్తకుల శ్రేయస్సు కోసం పని చేయండి

- ఛాంబర్ నూతన పాలకవర్గ అభినందన సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి

**రాజామహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** చాంబర్ ఆఫ్ కామర్స్ లో 2024 26 ఛాంబర్ నూతన వర్గం వర్తకుల శ్రేయస్సు కోసం కృషి చేయాలని వారి సమస్యల పరిష్కారాలు మనందరి బాధ్యతగా గుర్తించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ది రాజమండ్రి చాంబర్ ఆఫ్



కామర్స్‌కు ఇటీవలనే నూతనంగా ఎన్నికైన పాలకవర్గం అభినందన సత్కార మహోత్సవం స్థానిక గౌతమ ఘాట్‌లో ఉన్న చాంబర్ ట్రస్ట్ హాల్‌లో గురువారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాజకీయాలు గెలుపుఓటములు పాలకమండలి ఈ ఏర్పాటు అయినంతవరకు మాత్రమే ఉండాలని నూతన పాలకమండలి ఏర్పడిన తర్వాత సమిష్టిగా వర్తకుల శ్రేయస్సు కోసం కృషి చేయాలని సూచించారు. రాజమహేంద్రవరం కీర్తి ప్రతిష్టలు ఎల్లవేళలా కాపడేలా చూడాలని నూతన పాలకవర్గాన్ని సూచించారు. గోరంట్ల బుచ్చయ్యచౌదరి, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు,గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ,



డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, మాజీ ఎమ్మెల్యేలు రౌతు సూర్యప్రకాశరావు, జక్కంపూడి రాజా, ఆర్యాపురం బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దత్తు, టీడీపీ రాష్ట్ర నాయకుడు యర్రా వేణు,చాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, నందెపు శ్రీనివాస్, కొల్లేపల్లి శేషయ్య, కూర్మదాసు ప్రభాకర్,అశోక్ కుమార్ జైన్,వర్తక ప్రముఖులు మండవిల్లి శివ,బూర్లగడ్డ సుబ్బా రావు, మద్దాల రవిచంద్ర, యిన్నమూరి రాంబా బు, యిన్నమూరి దీపు,కనకాల రాజా, చలుమూరి శ్రీనివాస్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చాంబర్‌కు అనుబంధంగా ఉన్న అన్ని సంఘాలతో చర్చించి వారి సమస్యలను తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. చాంబర్ అధ్యక్షుడిగా ఎన్నికైన తవ్వా సూర్యనారాయణ మూర్తి (తవ్వా రాజా), గౌరవ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, ఇతర ప్రతినిధులు వంటెద్దు సూరిబాబు, ఇయ్యపు మురళీధర్, తోట లక్ష్మీనారాయణ, అల్లంకి నాగేశ్వరరావు, పచ్చిగోళ్ల సురేష్‌కుమార్, కార్యవర్గ సభ్యులను, డైరెక్టర్లను ముఖ్యఅతిథులు, వర్తక ప్రముఖుల చేతులమీదుగా ఘనంగా సత్కరించారు.

## బత్తులను మర్యాదగాపూర్వకంగా
## కలిసిన కొండేటి : అభినందించిన బత్తుల

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని కాపవరం మత్స్యశాఖ సొసైటీ నూతన అధ్యక్షునిగా కొండేటి ధర్మరాజు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం పాఠకులకు విధేయతమే. శుక్రవారం రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణను రాజమహేంద్రవరం స్వగృహంలో కొండేటి ధర్మరాజు, తెలుగు దేశం పార్టీ నాయకులు తెలగంశెట్టి శ్రీనివాస్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి, ఎన్డీఏ తరపున ఏకగ్రీవంగా ఎన్నికైన విషయాన్ని బత్తుల బలరామకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బత్తుల నూతన అధ్యక్షులు కొండేటి ధర్మరాజును



పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఇదే స్ఫూర్తితో త్వరలో రానున్న మత్స్యశాఖ ఎన్నికలు కూడా ఏకగ్రీవం కావడానికి ఎన్డీఏ శ్రేణులు తీవ్రంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం డిగ్రీ కళాశాల నందు
## నేడు ఉచిత వైద్య శిబిరం

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం డిగ్రీ కళాశాల నందు గౌతమీ నేత్రాలయం,డెల్టా హాస్పిటల్,రమా డెంటల్స్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీతానగరం,డాక్టర్ రమేష్ హాస్పిటల్ సంబంధిత అనుభవజ్ఞులైన నిపుణులైన వైద్యులచే 26.10.2024 న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ ఉచిత మెడికల్ క్యాంపు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నందు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ డి.చిట్టిబాబు విలేకరులకు తెలిపారు. గుండె, కిడ్నీలు, ఊపిరితిత్తులు, నరములు, కళ్ళు, మూత్ర సంబంధత వ్యాధులు, డెంటల్, బిపి, షుగర్, జనరల్ వ్యాధులు, ఇ సి జి,రక్తపరీక్షలు వంటివి ఉచితంగా నిర్వహించి ఉచితంగానే మందులు ఇవ్వడం జరుగుతుందని ఈ సదాకాశాన్ని మండలంలో ఉన్న ప్రజలందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ చిట్టిబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.



## ఏపీలో పింఛన్లపై మరో శుభవార్త



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీ ప్రభుత్వం పింఛన్లకు సంబంధించి మరో కీలక నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో పింఛన్లకు సంబంధించి ఆరంచెల విధానం అమలు చేశారు. పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఈ విధానం తలనొప్పిగా మారింది. ఈ విధానాన్ని చంద్రబాబు సర్కార్ స్వస్తి పలికింది. ఇకపై సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు. వచ్చే నెల నుంచి కొత్త పింఛన్లకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. డిసెంబర్ నెలాఖరులోపు ఈ దరఖాస్తుల్ని ఫైనల్ చేసి జనవరి నుంచి పింఛన్లను అందించనున్నారు.

### ఏపీ సీఎం చంద్రబాబు నివాసం దగ్గర

## కొండచిలువ కలకలం..!!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసానికి సమీపంలో కొండచిలువ ప్రత్యక్షమైంది. కొండచిలువ ఓ జంతువును మింగి.. ఆ సమీపంలో ఉన్న మీడియా పాయింట్ దగ్గర చనిపోయినట్లు గుర్తించారు. వెంటనే ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందికి సమాచారం ఇవ్వగా.. వారు కొండచిలువ ను అక్కడి నుంచి తొలగించారు. కొద్ది రోజులుగా వర్షాలు పడుతు ఒడటంతో పాములు బయటకు వస్తున్నాయి. ఈ క్రమంలోనే కొండచిలువ కూడా ఇలా రోడ్డు పైకి వచ్చి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.ఆకలి తో ఏదో జంతువును మింగడం తో ఇబ్బంది పడి చనిపోయింది అంటున్నారు.

## భవిష్యత్తులో అలాంటి వ్యాఖ్యలు చేయొద్దు

### కొండా సురేఖకు కోర్టు ఆదేశం



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాపై సిటీ సివిల్ కోర్టులో విచారణ జరిగింది. భవిష్యత్తులో అలాంటి వ్యాఖ్యలు చేయొద్దని కొండా సురేఖను న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను న్యూస్ ఛానళ్లు, యూట్యూబ్, సోషల్ మీడియాలో తొలగించాలని పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను కోర్టు వచ్చే నెల 21కి వాయిదా వేసింది. తన పరువుకు భంగం కలిగేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ ఆమెపై రూ.100కోట్లకు కేటీఆర్ దావా వేసిన విషయం తెలిసిందే.

### ఏపీలో నవంబర్ 2న

## టెట్ ఫలితాలు?




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీ టెట్ తుది ఫలితాలను నవంబర్ 2న ప్రకటించాలని విద్యాశాఖ నిర్ణయించింది.అభ్యంతరాల స్వీకరణ పూర్తి కావటంతో ఈనెల 27వ తేదీన ఫైనల్ కీలను ప్రకటిస్తారు.ఆ వెంటనే తుదిఫలితాలను ప్రకటిస్తారు. టెట్ అధికారిక వెబ్సైట్లోకి వెళ్లి ఫైనల్ రిజల్ట్స్ ను చెక్ చేసుకోవచ్చు. ఇక ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ను నవంబరు మొదటివారంలోనే విడుదల చేసేందుకు పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది.

### ఏపీలో ఉచిత గ్యాస్ సిలిండర్ రాకపోతే

## ఈ నంబర్ కి ఫోన్ చేయండి: ప్రభుత్వం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీలో ఈ నెల 29 నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్ చేసుకోవచ్చని ప్రకటించిన ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎవరికైనా పథకం అందకపోతే 1967 టోల్ ఫ్రీ నంబర్కు ఫోన్ చేయవచ్చని సూచించింది. మొదటి గ్యాస్ సిలిండర్ను ఈ నెల 29 నుంచి వచ్చే ఏడాది మార్చి 31లోపు ఎప్పుడైనా బుక్ చేసుకోవచ్చని వెల్లడించింది.

2వ సిలిండర్ ఏప్రిల్ 1–జులై 30, 3వ సిలిండర్ ఆగస్టు 1 నుంచి అక్టోబర్ 31 వరకూ బుక్ చేసుకోవచ్చంది.

## విద్యార్థులకు సేఫ్ దీపావళి పై అవగాహనకార్యక్రమం నిర్వహించిన వైద్యులు



**కాకినాడ సిటీ : విశ్వం వాయిస్ న్యూస్ :**సమీపిస్తున్న దీపావళి పండుగ సందర్భంగా, కాకినాడలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి రంగా రాయ మెడికల్ కళాశాల ప్లాస్టిక్, పునర్నిర్మాణ మరియు కాలిన గాయాల శస్త్రచికిత్స విభాగం డాక్టర్ బి.రత్న భూషణ్ గారి నాయకత్వంలో క్రాకర్ కాలిన గాయాల నివారణ మరియు ప్రమాదవశాత్తు గాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సేఫ్ దీపావళి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ డి.ఎస్.వి.ఎల్. నరసింహం, డీఎమ్ఈ, ప్రిన్సిపాల్, ఆర్ఎమ్సి, సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లవణ్య కుమారి, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ విష్ణు వర్షన్ మరియు డాక్టర్ శేషి మరియు డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసన్ మద్దతుగా ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించే ప్రధాన ఉద్దేశ్యం, దీపావళి వేడుకలు పిల్లల కాలిన గాయాలకు మరింత ముప్పుగా ఉంటాయని మరియు కొన్ని గాయాలు ప్రాణాంతకమని తెలియ జేయడం. ఇవి ప్రధానంగా పిల్లలలో అవగాహన లోపం, సురక్షిత ఆచరణలపై అవగాహన లోపం వల్ల కలుగుతాయి. అందువల్ల, విద్యాం్థులకు సురక్షిత దీపావళి అలవాట్ల ప్రాముఖ్యతను చెప్పి, పర్యావరణ స్నేహి దీపావళిని జరుపుకోవాలని ప్రోత్సహించారు. దీపావళి రోజున చేయవలసినవి మరియు చేయరానివి గురించి వివరించారు మరియు ప్రమాదవశాత్తు గాయాలపై మొదటి చికిత్స చర్యలపై వారి సందేహాలను నివృత్తి చేశారు.

**చేయవలసినవి, చేయరానివి :** పిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు ఎల్లప్పుడూ తల్లిదండ్రులు వారి పక్కన ఉండాలి. చప్పళ్ళు (చెప్పులు), కళ్ళజోడు ధరించండి. మూసివున్న ప్రదేశాలలో బాణాసంచా కాల్చడం నివారించండి. ఇంటి, పెంపుడు జంతు వులను బాణాసంచాల నుండి రక్షించండి. బాణాసంచా ఆడే ప్రదేశం దగ్గర నీటి వనరును ఎల్లప్పుడూ ఉంచండి. ఎల్లప్పుడూ పత్తి బట్టలు మాత్రమే ధరించండి. కాలిన బాణాసంచాలను వెంటనే నీటి బకెట్‌లో వేయండి. శరీరానికి సమీపంగా బాణా సంచా వెలిగించకండి. కాలిన, కాలకపోయిన బాణా సంచాలపై ముఖం ఉంచకండి. చిన్న వీధుల్లో రాకెట్లు కాల్చకండి. అధిక పొగ మరియు శబ్దం కలిగిన బాణాసంచాలు కాల్చకండి.

**మొదటి చికిత్స చర్యలు:** వ్యక్తిని వెంటనే మంటల నుండి దూరంగా తీసుకెళ్లండి. గాయం గ్రహించడంలో క్షుణ్ణంగా కనీసం 15-20 నిమిషాల పాటు నీటితో కడగండి. అందుబాటులో ఉంటే, కాంతి హానికారక క్రీమ్‌ను మాత్రమే రాయండి. పేస్ట్, మసి, పసుపు, ఆకుల పేస్ట్ లేదా వంట గదిలోని చిట్కాలు వంటి చికాకు కలి గించే పదార్థాలను రాయవద్దు. దగ్గరలో ఉంటే, అర్హత గల ప్లాస్టిక్ సర్జన్ లేదా సర్జన్‌ను వెంటనే సంప్రదించండి. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు రంగా రాయ మెడికల్ కాలేజీ నర్సింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఈ ప్రచార కార్యక్రమంలో సక్రియంగా పాల్గొంది. ఈ ప్రచారాన్ని దీపావళి వరకు కాకినాడలోని వివిధ స్థానిక పాఠశాలల్లో కొనసాగించబడుతుంది.

## 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమాన్ని జగ్గంపేట పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ కె తాతయ్య ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పోస్టర్ ఆవిష్కరించి పశు గణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీ తాతయ్య మాట్లాడుతూ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న పశువులను గుర్తించడానికి ఈనెల 25 నుండి ఫిబ్రవరి 28 వరకు పశుగణన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదగా ప్రారంభించామని మీ ఇంటికి వచ్చే విషయ సేకరణ అధికారులకు మీ పశువుల సమగ్ర సమాచారం అందించి తద్వారా పశుగణన రంగ పథకాల రూపకల్పన సహకరించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు అనుకూల శ్రీకాంత్, గండేపల్లి పశు వైద్యశాల డాక్టర్ ఏ సుప్రియ, మురారి పశు వైద్యశాల డాక్టర్ ప్రగడ శ్రీనివాస్, నాయకంపల్లి పశు వైద్యశాల డాక్టర్ మండపాక శ్యాం ప్రసాద్, కాత్రావులపల్లి పశు వైద్యశాల డాక్టర్ సిహెచ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.


## ఐఏఎస్ అమోయ్ కుమార్ మెడకు మరో భూ కుంభకోణం కేసు



**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :** మరో భూకుంభకోణం కేసు ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ మెడకు చుట్టుకుంది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో అవకతవకలకు పాల్పడ్డాడని ఈడీ అధికారులకు తట్టి అన్నారం గ్రామంలోని మధురానగర్ ప్లాట్ ఓనర్స్ ఫిర్యాదు చేశారు. దాదాపు వెయ్యి కోట్ల రూపాయల విలువ జేసే భూములను మాయం చేసినట్లు ఆరో పించారు. 840 మంది ప్లాట్ ఓనర్స్‌ను అమాయకుమార్ తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని మోసం చేశాడన్నారు. రెవెన్యూ రికార్డుల్లో ప్లాట్ ఓనర్ల పేర్లు ఉన్నప్పటికీ ఇతరుల పేర్ల మీద అక్రమంగా ధరణిలో చేర్చి భూములను ఇతరులకు బదులా యిం చినట్టు ఈడీకి ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలని ఇప్పటికే కోర్టులో పోరాటం చేస్తున్నామన్నారు. లఅమోయ్ కు మార్‌పై ప్రస్తుతం ఈడీ దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో తమ కే సును సైతం పరిగణలోకి తీసుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

### అప్పులు తీర్చలేక హాస్టల్ భవనం పై నుంచి దూకి

## సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** కోకాపేటలో నాగ ప్రభాకర్ (27) అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి హాస్టల్ భవనం పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు నాగ ప్రభాకర్ ఏపీలోని తణుకుకు చెందిన వ్యక్తి.. గచ్చిబౌలిలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు.

కొంత కాలంగా అప్పుల్లో కూరుకుపోయిన ప్రభాకర్.. వాటిని తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న నార్సింగి పోలీసులు.

### నేటి నుంచి 2025 ఫిబ్రవరి, 28 వరకు

## 21వ అఖిల భారత పశుగణన ప్రక్రియ



జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ సిటీ : విశ్వం వాయిస్ న్యూస్** జిల్లాలో అక్టోబర్ 25 నుంచి వచ్చే ఏడాది 2025 ఫిబ్రవరి 28 వరకు 21వ అఖిల భారత పశుగణన ప్రక్రియ జరుగుతుందని ఈ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు గణన ప్రక్రియను శుక్రవారం కాకినాడ కలెక్టర్ క్యాంపు కార్యా లయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్.సూర్యప్రకాశరావు ఇతర అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారం భిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి 2025 ఫిబ్రవరి, 28 వరకు నిర్వ హించే 21వ అఖిల భారత పశుగణన ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా చేపట్టా లన్నారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది కాకినాడ జిల్లాలోని ప్రతి ఇంటికి వెళ్లి వివరాలను నమోదు చేస్తారన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి వికసిత్ ఆంధ్ర ప్రణాళిక రూపకల్పనకు ఈ పశుగణన ప్రక్రియ ఉపయోగపడుతుందన్నారు.

ఈ పశుగణన భారతదేశం అంతటా ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందన్నారు. సాధారణంగా అన్ని సాధు జంతువుల యొక్క వివరాలు అనగా గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, పోనీస్ గాడిదలు మిథున్స్ యాక్స్, కం చర గాడిదలు, ఒంటెలు, ఏనుగులు, కుక్కలు మరియు కుందేళ్లు, పక్షిజాతులైన కోళ్లు, బాతులు, టర్కీకోళ్లు, ఇతర పెంపుడు జంతువుల వివరాలు గణన చేస్తారన్నారు. ఇందుకు కాకినాడ జిల్లాలో ఉన్న 21 మండలాలకు అవస రమైన సిబ్బందిని, సూపర్వైజర్లు నియమించి పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో 296మంది ఎన్యుమరేటర్స్, 54 మంది సూపర్వైజర్లు నియమించిడం జరిగిందన్నారు. ఆయన తెలిపారు.

దేశవ్యాప్తంగా చేపట్టిన 21వ అఖిలభారత పశుగణన ప్రక్రియపై పాడి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం 21వ అఖిలభారత పశుగణన ప్రక్రియపై రూపొందించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్.. పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో పశు సంవర్ధక శాఖ డీడీ డా.కె.కృష్ణమూర్తి, ఏడి డా.ఎన్.నిర్మల, డా.ఎం.దినకర్, పశుగణన జిల్లా నోడల్ అధికారి డా జీ.గిరీష్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 380 బాణసంచా దుకాణాలకు అనుమతి



**కాకినాడ సిటీ : విశ్వం వాయిస్ న్యూస్** దీపావళి పండుగ సందర్భంగా కాకినాడ జిల్లాలో 380 తాత్కాలిక బాణసంచా దుకాణాలకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని జిల్లా అగ్ని మాపక అధికారి సుబ్బా రావు తెలిపారు. జిల్లాలో 19 బాణసంచా తయారీ కేంద్రాలు ఉన్నాయని అన్నారు.గత ఏడాది 490 తాత్కాలిక దుకాణాలకు అనుమతులు ఇవ్వగా ఈ సంవత్సరం 380 మంది ఔత్సాహికులు తాత్కాలిక బాణసంచా దుకాణాలు ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. కాకినాడ నగర పరిధిలో స్థానిక మెక్లారిన్ హైస్కూలు ప్రాంగణంలో 100 దుకాణాలు, బోట్ క్లబ్ పరిధిలో 24 దుకాణాలు, ప్రజల సౌకర్యార్థం మరో 4 తాత్కాలిక దుకాణాలు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో దుకాణాలు ఏర్పాటు, విక్రయాలపై అమ్మకందారులతో సమావేశం ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు, సూచనలు అందించామన్నారు. జనా వాసాలు, రద్దీ ప్రాంతాలలో బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేయరాదని,నిల్వ చేయరాదని సూచించారు. అలాగే అగ్ని నిరోధక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈనెల 29నుండి మూడు రోజులు అమ్మకాలు సాగించాలని అన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన వారి దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు బాణసంచా కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు, కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.

## మున్సిపల్ సమస్యలపై కూటమి ప్రభుత్వం పై పోరాడుదాం

### మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు



**రాజమండ్రి, విశ్వం వాయిస్ న్యూస్** మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కై కూటమి ప్రభుత్వం కుర్చీలకే పరిమితమైందని కనుక కూటమి పై ఉద్యమాలకు సిద్ధం అవుదామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు పిలుపునిచ్చారు. నేడు తూర్పుగోదావరి జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహాసభ స్థానిక పేట సీపీఐ కార్యాలయం లో జరిగింది దీనికి రెడ్డి రమణ అధ్యక్షత వహించారు అంతకముందు రెల్లి పేట నుండి తాడితోట కార్యాలయం వరకు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో సుబ్బారాయుడు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం శ్రమ దోపిడీకి గురవుతూనే ఉన్నారని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నగరాలు పట్టణాలు విస్తరించాయని ఆ మేరకుజనాభా పెరిగిం దన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడానికి కావలసినంత మంది పారిశుధ్య కార్మికులు లేరన్నారు. 2011 జనగణన మేరకే నేటికీ కార్మికులు ఉన్నారని గడిచిన 14 సంవత్సరాల్లో జనాభా పెరిగిందని, ఫంక్షన్ హాల్స్ నుంచి హాస్పిటల్స్ నుంచి టన్నులకొద్దీ వ్యర్థాలు వొస్తున్నా వీటిని తొలగింపుకు అవసరమైన మ్యాన్ పవర్ లేకపోవడం తో ఉన్న కార్మికులపైనే పనిభారం పెరిగిందన్నారు.నిన్న రాష్ట్ర కేంద్రంలో వచ్చిన వరదల్లో తగినంత మంది కార్మికులు లేక రాష్ట్ర వ్యాప్తంగా 6000 మంది కార్మికులను విజయవాడ కేంద్రంకు తెచ్చి అక్కడ పూర్వ సహాయక చర్యలు చేపట్టారన్నారు. గోదావరి పుష్కరాల్లోనూ ఇతర విపత్తుల్లోనూ కార్మికుల కొరత స్పష్టంగా అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలిసినా ఏ ఒక్కరూ కొత్త రిక్రూట్మెంట్ చేపట్టడం లేదని వారు వాపోయారు. పదేపదే కార్మికులు అనారోగ్యాల బారిన పడుతుంటే బాధ్యత బాధ్యత వహించాల్సిన కూటమి ప్రభుత్వము 6నెలల గడుస్తున్నా ఎటువంటి చలనం లేకుండా నిస్తేజ%శీ%గా ఉందన్నారు.6 నెలలకోమారు వెహికల్ రిపేర్లకు, చిపుర్లకు బిల్లులు పెట్టుకునే అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పుష్ గార్డులో పస లేకపోయినా లక్షలక్షలు ఆయా స్థానికి సంస్థల నుంచి ప్రజల సొమ్ము డ్రా చేస్తున్నారన్నారు. మరణించిన రిటైర్మెంట్ అయినా కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను ఆప్కస్ లో చేర్చను తొమ్మిది నెలలైనా చర్యలు తీసుకోలేదని గత మార్చి 16 నుంచి ఆప్కస్లో నిలిచి పోయాయన్నారు. ఆపకస్ ద్వారా పి ఎఫ్ క్లియరెన్స్ సమస్య తీవ్రంగా వుందన్నారు. స్థానిక %ూఖీ% కార్యాలయంలోనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. రిటైర్ అయిన కార్మికుల స్థానంలో గత 25 సంవత్సరాలుగా నూతన రిక్రూట్మెంట్లు లేవని వాటిని సత్వరం చేపట్టాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛ ఆంధ్ర



## సినీ వాయిస్



మూంజ్య, స్త్రీ-2 లాంటి భారీ విజయాలతో మడాక్ ఫిల్మ్స్ బాలీవుడ్ లో సంచలన నిర్మాణ సంస్థగా మారి పోయింది. ఈ రెండు విజయాలతో కంటెంట్ బేస్డ్ చిత్రాలు నిర్మించడంలో మడాక్ యూనిక్ సంస్థగా హైలైట్ అయింది. దీంతో ఇప్పుడు హీరోయిన్ల అందరి చూపు ఆసంస్థపైనే పండింది. సదరు నిర్మాణ సంస్థలో ఛాన్స్ వస్తే ముందుగా ఎస్ చెప్పిన తర్వాతే స్టోరీ వినాలని డిసైడ్ అయిపోతున్నారు. తాజాగా కియారా అద్వానీ ఇటీవల దినేష్ విజన్ కార్యాలయంలో కనిపించడం ఆసక్తికరంగా మారింది. అయితే తాజాగా ఈ సందేహాలపై కియారా క్లారిటీ ఇచ్చేసింది. ఇద్దరు కలిసి ఒక ప్రాజెక్ట్ చేయాలనుకుంటున్నట్లు తెలిపింది. ఓ కొత్త ఫాంటసీ సినిమా కోసం ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు స్పష్టం చేసింది. అయితే ఇది సూపర్ నేచురల్ యూనివర్స్‌లో భాగం కాదని సహకార ప్రాజెక్ట్ చెప్పుకొచ్చింది. స్త్రీ-2 రిలీజ్ కంటే ముందుగానే ఇరువురి మధ్య ఈ రకమైన చర్చలు జరుగుతున్నట్లు అంతర్గత వర్గాలు పేర్కొన్నాయి. ఈ చిత్రం భిన్నమైన కాన్సెప్ట్‌తో తెరకెక్కుతుంది. ఇది ఓ కొత్త ఫ్రాంచైజీకి నాంది పలికేలా ఉంటుందిట. అతీంద్రీయ అంశాలతో పాటు ఫాంటసీ కామెడీని మిళితం చేసిన కాన్సెప్ట్ అని సమాచారం. స్క్రిప్ట్ సహా అన్ని పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది చిత్రాన్ని పట్టా లెక్కించాలని ప్లాన్ చేస్తున్నారుఏట. దీనికి సంబంధించి త్వం ˇలోనే అధికారిక ప్రకటన వెలువడే అవ కాశం ఉందం టున్నారు. ప్రస్తుతం కియారా నటిగా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో గేమ్ ఛేంజర్ లో నటిస్తోంది. చరణ్ తో చేస్తోన్న రెండవ చిత్రమిది. అంతకు ముందు వినయ విధేయ రామలో నటిం చింది. ఆ సినిమా ప్లాప్ అయింది. అయినా ప్లాప్ తో సం బంధం లేకుండా శంకర్ ఆమెని తీసుకున్నాడు.

**ఈ సందేహాలపై కియారా క్లారిటీ ఇచ్చేసింది!**


## ఓ సీక్రెట్ బయటపెట్టిన సాయి పల్లవి

సౌత్ లో క్రేజీ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న అందాల భామ సాయి పల్లవి. ఈ బ్యూటీ చేసిన సినిమాలు తక్కువే అయిన టాలెంటెడ్ యాక్టర్ గా పేరు తెచ్చుకుంది. కేవలం మనసుకి నచ్చే కథలకి మాత్రమే సాయి పల్లవి ఒకే చెబుతుంది. మూవీలో క్యాస్టింగ్ ఎవరనేది అస్సలు పట్టించుకోదు. కథ, అందులో తన క్యారెక్టర్ నచ్చకపోతే ఎంత పెద్ద స్టార్ హీరో మూవీ అయిన సున్నితంగా రిజక్ట్ చేస్తుంది. ఇదిలా ఉంటే సాయి పల్లవి నటించిన 'అమరన్' మూవీ దీపావళికి రిలీజ్ కాబోతోంది. శివ కార్తికేయన్ కి జోడీగా ఈ చిత్రంలో సాయి పల్లవి నటించింది. తెలుగులో నాగ చైతన్యకి జోడీగా 'తండేల్' లో నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ ఆల్ మోస్ట్ చివరి దశకి వచ్చేసింది. అలాగే హిందీలో 'రామా యణం' మూవీలో సీతగా నటిస్తోంది. ఈ మూవీ షూ టింగ్ ప్రస్తుతం జరు గుతోంది. ఇదిలా ఉంటే 'అమరన్' మూవీ ప్రమో షనల్ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మా రాయి. కొంతకాలం క్రితం బాలీవుడ్ ఇండస్ట్రీ నుంచి ఒక వ్యక్తి ఫోన్ చేశారు. నన్ను ప్రమోట్ చేసుకోవడానికి, ప్రతి రోజు వార్తల్లో ఉండటం కోసం పీఆర్ కావాలా అని అడిగారు. అయితే పీఆర్ ని పెట్టుకొని నన్ను నేను ప్రమోట్ చేసుకోవడం వలన ఎలాంటి ఉపయోగం లేదనిపించింది. తరుచూ నా గురించి వార్తలు వస్తుంటే ప్రేక్షకులకి కూడా బోర్ కొడుతుంది. అందుకే పీఆర్ జోలికి వెళ్లలేదని చెప్పింది.



## బెయిల్ తర్వాత జానీ మాస్టర్ థాంక్స్ పోస్ట్..!

అసిస్టెంట్ పై అత్యాచారం చేసినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న జానీ మాస్టర్ గత నెల రోజులుగా జైల్లో ఉన్న విషయం తెల్సిందే. బాధితురాలు మైనర్‌గా ఉన్నప్పటి నుంచే అత్యాచారానికి పాల్పడటంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేయడం జరిగింది. నాటకీయ పరిణామాల నేపథ్యంలో జానీ మాస్టర్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. పలు దఫాలుగా పోలీసులు ఎంక్వయిరీ చేయడం జరిగింది. పలు కారణాలు చూపించి జానీ మాస్టర్ బెయిల్ దక్కించుకున్నాడు. బెయిల్ పై నేడు బయటకు రాబోతున్న జానీ మాస్టర్ సోషల్ మీడియా ద్వారా ఆసక్తికర పోస్ట్ ను షేర్ చేయడం జరిగింది. జానీ మాస్టర్ బయటకు రాకముందే ఆయన సోషల్ మీడియా అకౌంట్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఆ వీడియోలో తాను చేసిన పాటను యూట్యూబ్ ట్రెండ్ లో ఉంచినందుకు గాను జనాలకు కృతజ్ఞతలు తెలియజేశాడు. హిందీ మూవీ 'భూల్ భులయ్యా 3' టైటిల్ ట్రాక్ కి జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. హరే రామ్ హరే రామ్ పాట గత కొన్ని రోజులుగా యూట్యూబ్ లో తెగ చక్కర్లు కొడుతూ ట్రెండ్ అవుతోంది. జానీ మాస్టర్ ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ, తాను ఆ పాట కోసం వర్క్ చేసిన విజువల్స్ ను జోడించి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వీడియోను షేర్ చేయడంతో పాటు, ట్రెండింగ్‌లో నిలిపినందుకు ప్రేక్షకులకు థ్యాంక్స్ అంటూ పోస్ట్ చేశాడు. అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటూ జైలుకు వెళ్లిన కారణంగా జానీ మాస్టర్ తో చేయించాల్సిన 'పుష్ప 2' సినిమా ఐటం సాంగ్‌ను మరో కొరియోగ్రాఫర్ తో చేయించాలని నిర్ణయించుకున్నట్లుగా ఇటీవల మీడియా సమావేశంలో నిర్మాతలు ప్రకటించారు. త్వరలోనే ఐటం సాంగ్ చిత్రీకరణ ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. జానీ మాస్టర్ కి బెయిల్ వచ్చిన కారణంగా ఆయన బయటకు వస్తాడు కనుక పుష్ప 2 ఐటం సాంగ్ కి ఆయనతో కొరియోగ్రఫీ చేయించాలని కొందరు అల్లు అర్జున్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కానీ నిర్మాతలు ఇప్పటికే జానీ మాస్టర్ స్థానంలో మరో మాస్టర్ ను తీసుకు వచ్చినట్లుగా అధికారికంగా ప్రకటించిన విషయం తెల్సిందే.



## క్రీడావాయిస్

## న్యూజిలాండ్ పై తొలిసారి టెస్టు సిరీస్ ఓటమి అంచున భారత్?





మొన్నటికి మొన్న శ్రీలంక టూర్ లో రెండు టెస్టుల్లో దారుణంగా ఓడిపోయి పరాభవంతో భారత్ లో అడుగుపెట్టిన ఆ జట్టు.. ఇప్పుడు సగర్వంగా తలెత్తుకునేలా ఉంది. ఇప్పటివరకు భారత్ లో మూడంటే మూడే టెస్టులు నెగ్గిన ఆ జట్టు ఇప్పుడు మూడు టెస్టుల సిరీస్ ను గెలుచుకునేలా కనిపిస్తోంది. గత వారం బెంగళూరులో జరిగిన తొలి టెస్టులో టీమ్ ఇండియాను ఓడించిన న్యూజిలాండ్.. ఇప్పుడు పుణెలో జరుగుతున్న రెండో టెస్టులోనూ పై చేయి సాధించింది. తొలి రోజు వర్షం కారణంగా రద్దయిన బెంగళూరు టెస్టు మూడున్నర రోజుల్లోనే ముగిసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న రోహిత్ శర్మ నిర్ణయం బెడిసి కొట్టింది. సొంత గడ్డపై ఎన్నడూ లేని విధంగా భారత జట్టు కేవలం 46 పరుగులకే ఆలౌటైంది. దీని ప్రభావం రెండో ఇన్నింగ్స్ పై పడింది. 400 పైగా పరుగులు చేసినా.. పరాజయం తప్పలేదు. ఇప్పుడు రెండో టెస్టు విషయానికి వస్తే టాస్ మన వైపు లేదు. దీంతో తొలుత బ్యాటింగ్ కు దిగిన న్యూజిలాండ్ కొంచెం ఇబ్బంది పడినా భారత స్పిన్ ను తట్టుకుంటూ 259 పరుగులు చేసింది. అయితే, భారత్ తొలి ఇన్నింగ్స్ లో 156 పరుగులకే ఆలౌట్ చేసి 103 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం పొందింది. రెండో ఇన్నింగ్స్ నూ సాధికారికంగా మొదలుపెట్టి ఒక్క వికెట్ కోల్పోయి 50పైగా పరుగులు చేసింది. దీంతో న్యూజిలాండ్ ఆధిక్యం 150 దాటింది. విల్ యంగ్, రచిన్ రవీంద్ర వంటి ఫామ్ లో ఉన్న బ్యాటర్లు సహా ఇంకా వికెట్లు చేతిలో ఉన్న నేపథ్యంలో ఆ జట్టు ఆధిక్యం 250 దాటేలా కనిపిస్తోంది. అదే జరిగితే భారత్ గట్టి పోరాడాల్సిందే. లేదంటే ఓటమి తప్పదు. న్యూజిలాండ్ స్పిన్నర్లు ఏమంత మేటి కాకున్నా.. భారత బ్యాట్స్ మెన్ వారికి తలొంచారు. ముఖ్యంగా ఎడమ చేతి వాటం స్పిన్నర్ శాంట్నర్ ఏడు వికెట్లు తీశాడు. స్టార్ బ్యాట్స్ మన్ కోహ్లి (1) మళ్లీ విఫలమయ్యాడు. సర్ఫరాజ్ ఖాన్ (11) అనవసర షాట్ ఆడి ఔటయ్యాడు. గిల్ (30), జైస్వాల్ (30) కాస్త పోరాడగా, జడేజా (38) మెరుపులు మెరిపించాడు.

దీంతో భారత్ కాస్త మెరుగైన స్కోరు చేయగలిగింది. స్పిన్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ (18 నాటౌట్) దూకుడు చూపినా.. బుమ్రా ఔట్ కావడంతో భారత్ ఆలౌటైంది. న్యూజిలాండ్ 103 పరుగులు ఆధిక్యం దక్కింది. కివీస్ బౌలర్లలో గ్లెన్ ఫిలిప్స్ రెండు వికెట్లు తీశాడు. న్యూజిలాండ్ ఇప్పటికే 150 పరుగుల ఆధిక్యం దాటింది. ఇది 200 పరుగులు దాటితే నాలుగో ఇన్నింగ్స్ లో భారత్ ఆ లక్ష్యాన్ని ఛేదించడం కష్టమే. లేదా డ్రా కోసం ప్రయత్నించాలి. ఇంకా మూడు రోజుల ఆట ఉండగా.. వికెట్ స్పిన్ కు విపరీతంగా అనుకూలిస్తుండగా డ్రా చేయడం అసాధ్యం. అంటే.. టీమ్ ఇండియా ఇప్పుడు తీవ్ర కష్టాల్లో ఉంది.

### రిటైరయ్యాక క్రికెటర్ కెప్టెన్సీపై

## నిషేధం ఎత్తివేత




ఎవరైనా అంతర్జాతీయ/జాతీయ క్రికెటర్ ను రిటైరయ్యాక సస్పెండ్ చేస్తే ఎలా ఉంటుంది..? చనిపోయిన వ్యక్తికి మరణ శిక్ష వేస్తే ఎలా ఉంటుంది..? ఇప్పుడు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) చేసిన పని అలానే ఉంది.. ఆరేళ్ల కిందటి ఘటన.. ఐదేళ్ల కిందటే శిక్ష పూర్తి.. ఏడాది కిందటే ఆ క్రికెటర్ రిటైర్ అయ్యాడు.. ఇక అతడు మైదానంలోకి దిగే చాన్సే లేదు.. ఎందుకంటే వయసు కూడా పైబడింది.. అలాంటి క్రికెటర్ పై 'కెప్టెన్సీ' నిషేధాన్ని ఎత్తివేసింది. వినడానికి విడ్డూరంగా ఉన్నప్పటికీ ఇది నిజం. ఇంతకూ ఏం జరిగిందంటే..? 2018లో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికా టూర్ కు వెళ్లింది. అప్పుడు స్టీవ్ స్మిత్ కెప్టెన్. డేవిడ్ వార్నర్ వైస్ కెప్టెన్. అయితే, దక్షిణాఫ్రికా నుంచి గట్టి పోటీ ఎదురైంది ఆ సిరీస్ లో. దీంతో నాలుగు టెస్టుల సిరీస్ లో చెరో టెస్టు గెలుచుకున్నాయి. అయితే, మూడో టెస్టులో దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్ సాగుతుండగా ఆస్ట్రేలియా ఓపెనర్ కామెరాన్ బాన్ క్రాఫ్ట్ జేబులోంచి ఏదో వస్తువు తీసి బంతిని రుద్దుతున్నట్లు కనిపించాడు. గరుకుగా ఉన్న ఆ వస్తువును సాండ్ పేపర్ గా తర్వాత తేల్చారు. బంతి ఆకారాన్ని మార్చి.. స్వింగ్ కు అనుకూలించేలా చేసేందుకు ఆస్ట్రేలియా పన్నాగ పన్నిందనే ఆరోపణలు వచ్చాయి. దీనివెనుక ఉన్నది డేవిడ్ వార్నర్ అని.. బాన్ క్రాఫ్ట్ ను అలా చేయమని చెప్పింది అతడేనని తర్వాత తేలింది. ఆట ముగిశాక ఆ రోజు సాయంత్రం మీడియాతో బాన్ క్రాఫ్ట్ తాను సాండ్‌పేపర్ ను ఉపయోగించినట్లు ఒప్పుకొన్నాడు. దీనిపై విచారణ చేపట్టిన క్రికెట్ ఆస్ట్రేలియా స్మిత్ ను కెప్టెన్సీ నుంచి తప్పించింది. బాన్‌క్రాఫ్ట్ పై ఆరు నెలల నిషేధం వేసింది. అప్పటికి వైస్ కెప్టెన్ అయిన వార్నర్ ను ఇక 'జీవిత కాలం'లో కెప్టెన్సీ చేపట్టకుండా చేసింది. స్మిత్, వార్నర్ లు ఏడాది నిషేధం ఎదర్కొన్నారు. ఆ తర్వాత ఐపీఎల్ లోనే పునరాగమనం చేశారు.

## చరిత్ర సృష్టించిన తెలుగోడు..




తెలుగుతేజం చరిత్రను సృష్టించాడు. ప్రపంచ చరిత్రలో అతి పిన్నవయసులోనే అతి పెద్ద విజయాన్ని అందుకున్నాడు గ్రాండ్ మాస్టర్ అర్జున్ ఇరిగేశి. చెస్ అన్నంతనే భారతీయులు ఎవరైనా విశ్వనాథన్ ఆనంద్ గుర్తుకు వస్తారు. అలాంటి ఆయన తర్వాత ఇన్నాళ్లకు లైవ్ రేటింగ్స్ లో 2800 రేటింగ్ పాయింట్లను సాధించిన భారతీయుడిగా నిలిచాడు. ఆ మాటకు వస్తే.. ప్రపంచ చెస్ లో అర్జున్ కంటే మరో 15 మంది మాత్రమే ముందున్నారు. 21 ఏళ్ల పిన్న వయసులో యూరోపియన్ క్లబ్ చెస్ టోర్నీలో అల్కలాయిడ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇతగాడు.. అద్భుత ఫామ్ లో ఉన్నాడు. తాజాగా జరిగిన మ్యాచ్ లో ఆంద్రీకిన్ ద్మిత్రిపై విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఇటీవల చెస్ ఒలింపియాడ్ లో స్వర్ణం నెగ్గిన ఇతను..భారత చెస్ భవిష్యత్ ఆశాజ్యోతిగా మారాడు. ఇంతకు ఇతడు ఎక్కడివాడన్న విషయంలోకి వెళితే.. అర్జున్ వరంగల్ కు చెందినవాడు. దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర ఉన్న భారత చెస్ లో ఇన్నేళ్లుగా ఆనంద్ కు మాత్రమే సాధ్యమైన ఘనతను ఇప్పుడు ఈ కుర్రాడు సొంతం చేసుకున్నాడు. 2011 మార్చిలో విషీ అధ్యధికంగా 2817 రేటింగ్ అందుకున్నాడు. ఈ ఘనతను సాధించటం చాలాతక్కువ మందికే సాధ్యమైంది. ఇతని కంటే ముందున్న చెస్ దిగ్గజాల్ని చూస్తే.. ఇతడు సాధించిన ఘనత ఎంతన్నది ఇట్టే అర్థమవుతుంది.
– గ్యారీ కాస్పరోవ్, – వ్లాదిమిర్ క్రిమ్నిక్, అలెగ్జాండర్ గ్రిషుక్ (రష్యా), కార్లసన్ (నార్వే), కరువానా, అరోనియన్, వెస్లీ సో, మికారు నకముర (అమెరికా) ఈ దిగ్గజ ఆటగాళ్లంతా 'ఎ' రేటింగ్ సాధించారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ అరుదైన రికార్డును అందుకున్న పదహారో ఆటగాడిగా అర్జున్ నిలుస్తారు. అత్యధిక రేటింగ్ లో నార్వేకు చెందిన మాగ్నస్ కార్ల్ సన్ ఉన్నారు. అతడికి 2831.0పాయింట్లు ఉండగా.. అమెరికాకు చెందిన కరువానాకు 2805.0 లైవ్ రేటింగ్ లో ఉన్నారు.

విశ్వంవాయిస్ తెలుగుదినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
కెరీర్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
క్రీడావాయిస్
హెల్త్ వాయిస్
కిడ్స్ వాయిస్
కిసాన్ వాయిస్
సక్సెస్ వాయిస్
తీర్పు వాయిస్
వనిత వాయిస్
విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No 3-168, Pedda Brahmanagarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 09246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com